




## 3వ విడత ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ




వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 16, డిసెంబర్ 2025 16 పేజీలు




# అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

మేడారంలో మంత్రి పర్యటన

సమ్మక్క,సారక్కలను దర్శించుకున్న మంత్రి సీతక్క, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

అభివృద్ధి పనులు నత్త నడకన సాగుతున్నాయంటున్న భక్తులు



2 లో..

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాతవార్త**

మేడారం జాతర అభివృద్ధి పనులు డిసెంబర్ మొదటి వారం వరకు కొన్ని పూర్తి కావలసి ఉంది. కానీ డిసెంబర్ నెలలో 15 రోజులు గడిచిన ముఖ్యమైన పనులు ఇంకా ఒక కొలిక్కి రాలేదు. ఈ ఇప్పటికే భక్తులు ముందస్తు మొక్కులు చెల్లించుకుంటూ వేలమంది మేడారం సమ్మక్క సారలమ్మ దర్శనానికి వస్తున్నారు.గద్దెల నిర్మాణ పనులు, ఆలయ ప్రాంగణం విస్తీర్ణకు సంబంధించి పనుల నిర్లక్ష్యంపై సంబంధిత కాంట్రాక్టర్ లను జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గతంలో హెచ్చరించారు.జాతర అభివృద్ధి పనులు నత్త నడకన సాగుతున్నాయంటున్న భక్తులు.అధికారులు చెప్పినంత సులువుగా ఇక్కడ అభివృద్ధి పనులలో వేగం కనిపించడం లేదని ఆరోపణలు భక్తుల నుండి కనబడుతున్నాయి. మేడారం చరిత్రలో ఎన్నడూ లేనంతగా ఈ జాతరకు రాష్ట్ర ప్రభుత్వం శాశ్వత అభివృద్ధి పనుల నిమిత్తం ఇప్పటికే కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసింది.ఈ పనుల పర్యవేక్షణకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి

# గమ్మునుండుండ్రి!



3వ దశ పంచాయతీల్లో ముగిసిన ఎన్నికల ప్రచారం..

రేపే మూడో దశ పంచాయతీ ఎన్నికలు..

81గ్రామ పంచాయతీల్లో ఎన్నికల వేడి..

నాలుగు మండలాల్లో 98,052 మంది ఓటర్లు..

మరికొన్ని గంటలల్లో తేలనున్న అభ్యర్థుల భవితవ్యాలు..

మద్యం, డబ్బు పంపిణీలో నిమగ్నమైన అభ్యర్థులు..

ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే పనిలో అభ్యర్థులు నిమగ్నం..

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త**


జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం, మల్హార్‌రావు, మహదేవపూర్, మహముత్తారం మండలాల్లో రేపు 3వ విడత పంచాయతీ ఎన్నికలు జరుగనున్నాయి. సోమవారం సాయంత్రంతో 3వ దశ ఎన్నికల ప్రచారంకు తెరపడింది. దీంతో బరిలో నిల్చున్న అభ్యర్థులు ఓటర్లను మద్యం, డబ్బులు ఎర చూపి ప్రలోభాలకు పాటుపడుతున్నారు. ఎన్నికల ప్రచారం సమయంలో అనేక చోట్ల అభ్యర్థులు ఓటర్లను ప్రలోభాలకు

2 లో..

## గ్రామాల్లో ఏరులై పారుతున్న..

# మద్యం

ఓటుకు రూ.500నుండి రూ.2వేల వరకు పంపిణీ



2 లో..

-జిల్లాలో తనిఖీలు చేసిన దాఖలాలు లేవు

-చూసిచూడనట్లు వ్యవహరిస్తున్న సంబందిత అధికారులు

**మహబూబాబాద్ ప్రతినిది,ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగున్న పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మహబూబాబాద్ జిల్లాలో మద్యం ఏరులై పారుతుంది. ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడానికి అభ్యర్థులు మద్యంతో పాటు రూ.500 నుండి 2వేల వరకు డబ్బులు పంపిణీ చేస్తున్నట్లు సమాచారం. గత రెండు విడుతల్లో యదేచ్చగా మద్యం, డబ్బు పంపిణీ జరిగినా ఎలాంటి తనిఖీలు చేసిన దాఖలాలు లేవని ప్రజలు తీవ్రస్థాయిలో విమర్శిస్తున్నారు. డబ్బు పంపిణీ జరుగుతుందని తెలిసిన సంబందిత

# గమ్మునుండుండ్రి..!

**(మొదటి పేజీ తరువాయి..)**

గురి చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా మద్యం, డబ్బు పంపిణీ యథేచ్ఛగా జరుగుతోందని, ఎన్నికల అధికారులు, పోలీసులు గట్టి నిఘా ఉంచినప్పటికీ ఈ అక్రమ కార్యకలాపాలు ఆగడం లేదని సూచిస్తున్నారు. ప్రలోభాలను అరికట్టడానికి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుండి తనిఖీలు నిర్వహించి, పెద్ద మొత్తంలో నగదు, మద్యం ఇతర ఉచిత కానుకలను అధికారులు స్వాధీనం చేసుకుంటున్నారు. మూడో దశలో జరుగనున్న ప్రాంతాల్లో ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని మద్ధతుదారులను గెలిపించుకోవడానికి వ్యూహ, ప్రతి వ్యూహాలు సిద్ధం చేసుకుంటున్నారు. ఈనేపథ్యంలో ఆయా పార్టీలకు చెందిన స్థానిక నాయకులు, కార్యకర్తలు ఏ అభ్యర్థిని ఎంపిక చేయాలనే దానిపై ప్రస్తుతం లోతైన చర్చల్లో మల్లగుల్లాల్లో మునిగిపోయారు. ఇది ఇలా ఉండగా పోటీలో ఉన్న అభ్యర్థుల గుండెల్లో రైల్లు పరుగెడుతున్నాయి. బయట పడతామా లేదా అనే సందేహాలు అభ్యర్థుల్లో నెలకొన్నాయి. కాగా అభ్యర్థుల వ్యక్తిగతాలు అంచనా వేసుకునే పనిలో ఓటర్లు నిమగ్నమై పోయారు. కొంతమంది అభ్యర్థులకు కేటాయించిన గుర్తులు కూడా తెలియకుండా కన్‌ఫ్యూజ్‌లో పడిపోయారు. కొంతమంది అభ్యర్థులు ఎట్టి పరిస్థితుల్లో గెలువాలనే తాపత్రయంతో అప్పులు, ఆస్తులను కుదువ పెట్టుకొని బరిలో నిల్చున్నారు. ఒకవేళ ఓడిపోతే ఖర్చు పెట్టిన డబ్బులు, చేసిన అప్పులు ఎలా అనే సందేహంలో కూడా పడిపోయారు. ఎన్నికలు అంటేనే సర్పంచ్‌గా ఎరికో ఒకరికి మాత్రం పట్టం కట్టేది, అయినా కానీ తాము జనాల్లో బలం ఎంత ఉందో తేల్చుకునే దిశలో ముందుకు సాగుతున్నారు. పల్లెల్లో కొంతమంది అభ్యర్థుల పట్ల నెగెటివ్ తాట్ ఉన్నా డబ్బుతో కొనేయచ్చులే అనే ఆలోచనలో ఉన్నారు. డబ్బు పంపిణీలో కూడా అభ్యర్థులు నువ్వా..నేనా అని పోటీలు పడుతున్నారు. ఇప్పటికే సర్పంచ్‌లు ఎవరూ అయితే బాగుంటుందనే బేరీజులు కూడా ప్రజలు వేసుకుంటున్నారు. మూడవ విడత ఎన్నికల్లో నాలుగు మండలాల్లోని 81 గ్రామ పంచాయతీల్లో ఈ రసవత్తరమైన ఎన్నికల వేడి రగులుకుంది. ఎన్నికల పండుగ వాతావరణంలో ఏ అభ్యర్థి ఎంత ఇస్తాడు..మనం ఇండ్లలో లేకుంటే ఎలా..ఖచ్చితంగా వారు వీరు ఇచ్చే డబ్బులను తీసుకుందా అనే ఆలోచనలో కొంతమంది ఓటర్లు పడిపోయారు. కొంతమందైతే స్వచ్ఛంధంగా ఓటు వేసి ఒక అభ్యర్థి వద్ద నుండే డబ్బు తీసుకుందాం..లేదంటే వారు ఓడిపోతే తిరిగి మళ్లీ డబ్బులు అడుగుతారనే ప్రచారం కూడా జోరుగా నడుస్తోంది. అలాంటప్పుడు పోటీలో ఉండడం ఎందుకు..మాకు డబ్బులు ఇవ్వడం ఎందుకని దీంతో వారిచ్చే డబ్బు పంపిణీ పట్ల తీసుకోవాలా లేదా అనే సందేహం మరి కొంతమందిలో లేకపోలేదు. గ్రామాల్లో ఓటర్ల నాడీని ఎవరూ కూడా అంతుపట్టని పరిస్థితి నెలకొంది. ఏది ఏమైనా రేపు బుధవారం తేలనున్న ఎన్నికల ఫలితాలతో ఎవరు విజయం సాధిస్తారోనని వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది.

# గ్రామాల్లో ఏరులై పారుతున్న మద్యం

**(మొదటి పేజీ తరువాయి..)**

అధికారులు నిమ్మకునీరెత్తనట్లు వ్యవహరించడం వెనుక మతలాబు ఏంటని ప్రజలు చర్చించుకుంటున్నారు.

ఎన్నికల నిబంధనలను తుంగలో తొక్కిన అధికారులు:

రాష్ట్ర ఎన్నికల నిబంధనల మేరకు ఎలాంటి మద్యం, డబ్బు పంపిణి చేయరాదనే నిబంధన ఉన్నప్పటికీ గ్రామాల్లో మద్యం ఏరులై పారుతున్న సంబందిత అధికారులు కనీసం అటువైపు కన్నెత్తి చూడకుండా ఎన్నికల కమిషన్ ఆదేశాలను బేఖాతర్ చేశారు. ఇటీవల ఎమ్మెల్యే సొంత గ్రామంలో డబ్బులు పంపిణి చేసి ఓటమి పాలైయ్యాక తిరిగి వసూలు చేసిన విషయం సోషల్ మీడియాలో వచ్చిన అట్టి విషయంపై ఏ ఒక్క పోలీస్ అధికారి కనీసం పట్టించుకున్న దాఖలాలు లేవని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో ఇంత జరుగుతున్నా ఎన్నికల అధికారులు కనీస చర్యలు తీసుకోకపోవడం వెనుక ఆంతర్యం ఏంటని ప్రజలు గుసగుసలాడుతున్నారు. జిల్లాలో యదేచ్ఛగా మద్యం, డబ్బు పంపిణి జరుగుతున్నా జిల్లా అధికారులు కూడా స్పందించకపోవడం బాధాకరంమని మేదావులు, స్థానిక ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు. మూడవ విడుతలోనైనా మద్యం, డబ్బు పంపిణీని అరికడుతారో లేదో వేచి చూడాల్సిందే.

**-బెల్టుషాపులదే హవా:**

స్థానిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో బెల్టుషాపుల హవా కొనసాగుతుంది. ఎన్నికల నిబందనల మేరకు వైన్‌షాపులు బంద్ చేయగా ఆ సమయంలో బెల్టుషాపుల వారు ఒక్కో బాటిల్‌కు అదనంగా రూ.30నుండి50కి పైగా వసూలు చేస్తున్నారు. కనీసం ఎన్నికల సమయంలో సంబందిత అధికారులు బెల్టుషాపులపై తనిఖీలు చేయకపోవడం గమనార్హం. ఇదే అదునుగా భావించిన బెల్టుషాపుల యజమానులు తాము ఆడిందే ఆట పాడిందే పాటగా వ్యవహరిస్తూ అధిక ధరలతో ప్రజల నడ్డివిరుస్తున్నారు. ఎన్నికల అధికారులు కూడా దీనిపై స్పందించకపోవడం ఏంటని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

# కొండాపురం భూగర్భ గనిలో రక్షణ పక్షోత్సవాలు

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 15**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కొండాపురం భూగర్భ గనిలో సోమవారం రక్షణ పక్షోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా జిఎం దుర్గం రామచందర్, విశిష్ట అతిధి రక్షణ తనిఖీ బృందం కన్వీనర్, జిఎం(ఎన్విరాన్మెంట్) కార్పొరేట్ బి. సైదులు హాజరై మాట్లాడారు. పని ప్రదేశంలో రక్షణ సూత్రాలను తప్పనిసరిగా పాటించాలని అన్నారు. ప్రతి ఒక్కరూ రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికే అత్యధిక ప్రాధాన్యత నివ్వాలన్నారు. అనునిత్యం అప్రమత్తంగా ఉంటూ అవసరమైన అన్ని జాగ్రత్తలను తీసుకోవాలన్నారు. ముఖ్యంగా రక్షణ తనిఖీ బృందం సందర్శన, కన్వీనర్ శ్రీ బి. సైదులు గారు, జిఎం(ఎన్విరాన్మెంట్), కార్పొరేట్ నేతృత్వంలోని రక్షణ తనిఖీ బృందం కొండాపురం సందర్శించి పని ప్రదేశాలు, వ్యక్తిగత రక్షణ పరికరాల వినియోగం, అవగాహన కార్యక్రమాలు వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించింది. ఈ సందర్భంగా కార్మికులకు రక్షణపై అనేక ప్రశ్నలు అడిగి అవగాహన స్థాయిని తెలుసుకున్నారు. సింగరేణి కళాకారులు ప్రదర్శించిన రక్షణ నీ బాధ్యత లకు నాటిక అతిథులను ఆహ్వానితులను కార్మికులను ఎంతగానో ఆకట్టుకోగా ప్రత్యేకించి ముఖ్య అతిథి ప్రశంసలు అందుకుంది. అనంతరం రెస్క్యూ టీం ఆధ్వర్యంలో ఎవరికైనా ఆకస్మికంగా గుండెపోటు వచ్చినప్పుడు ప్రాణాపాయం నుండి తప్పించేందుకు నిర్వహించే ప్రథమ చికిత్సలో



భాగంగా సిపిఆర్ ప్రదర్శన అందరిలో అవగాహన పెంచే విధంగా సభ్యులు డెమో నిర్వహించారు. తనిఖీ బృందంలో సభ్యులు ప్రముఖ సింగరేణి వైద్యులు డాక్టర్ టి. సురేశ్ అడిగిన పలు ప్రశ్నలకు వారు సరైన సమాధానం ఇచ్చి తనిఖీ బృందం అభినందనలు అందుకున్నారు.

కొండాపురం భూగర్భగనిలో ప్రమాదాల నివారణకు, ఎస్ ఓ పి మరియు సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ అమలులో చేపడుతున్న చర్యలపై తనిఖీ బృందం నిశితంగా పరిశీలించారు. రక్షణ పక్షోత్సవాల సందర్భంగా కొండాపురం గని ప్రాంగణం ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. కళాకారులకు మరియు

పనిలో అత్యంత నైపుణ్యత ప్రదర్శించిన ఉద్యోగులకు కూడా అతిథుల చేత బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్ర మంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ డి. వెంకట రామారావు, డిజిఎం (పర్సనల్), అధికార ప్రతినిధి ఎస్. రమేష్ ఇంచార్జ్ ఏరియా ఇంజినీర్ వీరభద్రుడు, డిజిఎం(సివిల్) శివ ప్రసాద్ , కొండాపురం భూగర్భ గాని పిఓ వేణు మాధవ్, గని మేనేజర్ పి. నరసింహారావు , ఏఐటియూసి నాయకులు మేకల ఈశ్వర్ , ఐఎన్‌టియూసి వైస్ ప్రెసిడెంట్ వి. కృష్ణం రాజు , ఏరియా అధికారుల సంఘం అధ్యక్షులు వి. మధన్ నాయక్ ,

రక్షణ తనిఖీ బృందం సభ్యులు ఈ. పి. శ్రీనివాస్ , ఎస్. శ్రీనివాస్, కే. వెంకట శ్రీను, శ్రీ బి. మహేందర్ , ఎం. సునిల్ కుమార్ , టి. సురేశ్, శ కే.వెంకట స్వామి పి. సందీప్, కే. నాగ మోహన్, అధికారులు సేఫ్టీ అధికారి శ్రీ మధు బాబు , సంక్షేమ అధికారిని సాయి మోనిక గ, కేపియూ జి మైన్ పి ఏ రామ్ చందర్, పిట్ సేఫ్టీ కమిటీ సభ్యులు, ఇతర అధికారులు, సూపర్వైజర్లు, కాంట్రాక్ట్ కార్మికులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి : మంత్రి సీతక్క

**(మొదటి పేజీ తరువాయి..)**

సీతక్క, మంత్రి కొండా సురేఖ ఇప్పటికే అనేకసార్లు మేడారంలో అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. మంత్రుల ఆదేశాలతోనైనా మేడారం జాతర అభివృద్ధి పనులు మరింత వేగం పుంజుకుంటాయా లేదో చూడాలి. జాతర అభివృద్ధి పనులలో వేగం పెంచాలి. సమ్మక్క సారలమ్మ దేవాలయ గద్దెల పునరుద్ధరణ అభివృద్ధి పనులను, దేవాలయ ప్రాంగణంలోని పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెల రాతి నిర్మాణాలను, రాతి స్తంభాల స్థాపన నిర్మాణ పనులను మంత్రి సీతక్క క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పనులల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో మంత్రి సీతక్క వెంట భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ , ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, పూజారులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో ఎన్నికల ప్రచారం ముగిసింది

**21 సర్పంచ్ స్థానాలకు 64,142 వార్డులకు 315 మంది పోటీ**

**పోలింగ్ కు సర్వం సిద్ధం చేసిన యంత్రాంగం**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, డిసెంబర్ 15**

మూడో విడతలో భాగంగా జూలూరుపాడు మండలంలోని గ్రామ పంచాయతీల ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 24 గ్రామ పంచాయతీల్లో ఒక గ్రామ పంచాయతీలో ఎన్నిక నిలిచిపోగా, రెండు గ్రామపంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 21 గ్రామపంచాయతీల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. 21 గ్రామపంచాయతీల్లో సర్పంచ్ స్థానాలకు మొత్తం 64 మంది, 142 వార్డులకు 315 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. వీరంతా గత వారం రోజులుగా గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తించారు. అభ్యర్థులతోపాటు మద్దతు తెలిపిన ఆయా రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు ప్రచారాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారానికి గ్రామాల్లో సోషల్ మీడియాను వేదికగా వినియోగించుకున్నారు. ఎన్నికల ప్రచారానికి సోమవారం సాయంత్రం 5గంటల వరకు మాత్రమే సమయం ఉండటంతో చివరి రోజు పల్లెల్లో అభ్యర్థులు ప్రచారాన్ని హోరెత్తించారు. సర్పంచ్ అభ్యర్థులతోపాటు వార్డులకు పోటీ చేసిన అభ్యర్థులు కూడా విజయం కోసం పోటాపోటీగా ప్రచారాలు నిర్వహించారు. వెంగన్నపాలెం అనంతారం, బేతాళపాడు, పాపకొల్లు, మాచినేనిపేట కరివారిగూడెం, కొత్తూరు పలు గ్రామాల్లో అభ్యర్థులు తమ అభిమానులతో భారీ ప్రదర్శనలు చేస్తూ ప్రచారాన్ని నిర్వహించారు. ఎన్నికల నిబంధనల మేరకు పోలింగ్ సమయానికి 44గంటల ముందు నుంచే బహిరంగ సభలు, ర్యాలీలు, ఊరేగింపులు ఏవిధమైన ప్రచారాలు నిర్వహించరాదు. అలాగే ఇతర ప్రదేశాల నుంచి వచ్చిన వ్యక్తులు సంబంధిత గ్రామపంచాయితీ పరిధిలో ఉండకూడదనే నిబంధనలున్నాయి. ఈ సైలెన్స్ పీరియడ్లో ప్రజలు గుంపులుగా చేరరాదని జిల్లా యంత్రాంగం సైతం స్పష్టం చేసింది. మరోవైపు బుధవారం పోలింగ్ నిర్వహణ కోసం ఎన్నికల యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన ఏర్పాట్లలో అధికారులు నిమగ్నమై ఉన్నారు. పోలింగ్ నిర్వహణలో భాగంగా మండలంలో మొత్తం 12 రూట్లను గుర్తించి నలుగురు జోనల్ అధికారులు, 12 మంది రూట్ ఆఫీసర్లు ప్రత్యేకంగా పర్యవేక్షణ చేయనున్నారు. 174 పోలింగ్ కేంద్రాలకు గాను 208 మంది ప్రిసైడెంట్ ఆఫీసర్లు, 252 మంది అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లతోపాటు పలువురు సిబ్బంది విధులు నిర్వహించనున్నారు. ప్రత్యేకంగా 5 హెల్ప్ డెస్క్ లను కూడా ఏర్పాటు చేశారు. మరోవైపు ప్రశాంత పోలింగ్ నిర్వహణ కోసం పోలీస్ శాఖ తగు చర్యలు చేపట్టింది.

# ఆశీర్వదించండి..గ్రామాభివృద్ధి కోసం కృషి చేస్తా

## జైన గ్రామ సర్పంచ్ అభ్యర్థి టేకుమట్ల విజయ ప్రభాకర్

**ధర్మపురి,ప్రభాతవార్త :**

రేపు జరగబోయే ఎన్నికల్లో తనను ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపిస్తే జైన గ్రామాన్ని అన్ని రంగాలలో ముందంజలో ఉంచుతానని ధర్మపురి మండలంలోని జైన గ్రామ సర్పంచ్ అభ్యర్థి టేకుమట్ల విజయ ప్రభాకర్ హామీ ఇచ్చారు.ఎన్నికల్లో భాగంగా ప్రతిరోజు ఇంటింటా ప్రచ్నార నిర్వహిస్తూ అందరి కన్నా ఆమె ముందంజలో ఉన్నారు. మహిళలు, విద్యావంతులు,యువకుల సహకారంతో ప్రజలతో మమేకమై ఇంటింటా తిరుగుతున్నారు. లేడీస్ పర్స్ గుర్తుపై ఓటు వేసి తనకు అవకాశం కల్పించాలని కోరుతూ, ప్రచారంలో దూసుకెళ్తున్నారు.తను సర్పంచ్ గా గెలిసిన తర్వాత తన భర్త టేకుమట్ల ప్రభాకర్ సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.అలాగే గ్రామ పరిసర ప్రాంతాల్లోని గూడాలలో నివాసముంటున్న ప్రజలకు ఆయా ప్రాంతాల్లోనే రేషన్ బియ్యం పంపిణీ చేయిస్తానని, రైతుల సంక్షేమం కోసం ఊరిలోనే బీట్ నిర్మాణం ఏర్పాటు చేయిస్తానని, బస్టాండ్ ఆవరణలో పబ్లిక్ టాయిలెట్స్ ,



తాగునీటి సౌకర్యాన్ని కల్పిస్తామని, గోదావరి నదికి వెళ్లడానికి మెట్ల నిర్మాణం చేయిస్తామని, గ్రామంలోని ప్రతి నిరుపేద కుటుంబంలోని ఆడపిల్లకు పట్టు వస్త్రాలు, గ్రామలక్ష్మి కానుకగా రూ.5016 అందిస్తామని , గ్రామంలో పార్క్ తోపాటు ఓపెన్ జిమ్ ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామానికి చెందిన మహిళలు అధిక సంఖ్యలో తమ వెంట ఉన్నారని పేర్కొంటూ, గెలుపుపై ఆమె ధీమా వ్యక్తం చేశారు.

# ఆదరించి గెలిపించండి ... గ్రామాభివృద్ధికి కృషి చేస్తా

## దమ్మన్నపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థి దండవేణి సత్తవ్వ గంగమల్లయ్య

**ధర్మపురి,ప్రభాతవార్త :**



రేపు జరగబోయే ఎన్నికల్లో తనను ఆదరించి సర్పంచ్‌గా గెలిపిస్తే దమ్మన్నపేట గ్రామాన్ని అన్ని రంగాలలో ముందంజలో ఉంచుతానని ధర్మపురి మండలంలోని దమ్మన్నపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థి దండవేణి సత్తవ్వ గంగమల్లయ్య గ్రామస్తులకు హామీ ఇచ్చారు.ఎన్నికల్లో భాగంగా ప్రతిరోజు గ్రామంలో ఇంటింటికి వెళ్తూ, ప్రచ్నారలో ఆమె ముందంజలో ఉన్నారు. మహిళలు,విద్యావంతులు,యువకుల సహకారంతో ప్రజలతో మమేకమై ఇంటింటా తిరుగుతున్నారు. కత్తెర గుర్తుపై ఓటు వేసి తనకు అవకాశం కల్పించాలని కోరుతూ,ప్రచారంలో దూసుకెళ్తున్నారు.తను సర్పంచ్ గా గెలిసిన తర్వాత తన భర్త గంగమల్లయ్య సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.అలాగే గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు, గోదావరి నదికి వెళ్లడానికి మెట్ల నిర్మాణానికి కృషి, గొల్లవాడకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, వీరభద్ర స్వామి దేవాలయం నుండి ప్రభుత్వ పాఠశాల వరకు రెండు వైపులా డ్రైనేజీ, రోడ్డు నిర్మాణానికి కృషి,లిఫ్ట్ రిపేర్ చేయడం,రెండు పూటలా నల్లాలు నీరు సరఫరా, అర్హులైన వారికి పింఛన్లు ఇప్పించడం,ఎస్సీ కాలనీకి రెండు పూటలా నీళ్లు ఇవ్వడం,గ్రామంలో అన్ని వీధుల్లో డ్రైనేజీలు నిర్మాణానికి కృషి, కొత్త వాడలో నూతనంగా బోరు నిర్మాణం,గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. మహిళలు,యువకులు అధిక సంఖ్యలో తమ వెంట ఉన్నారని పేర్కొంటూ, గెలుపుపై ఆమె ధీమా వ్యక్తం చేశారు.

# గొల్లపల్లి మండల అభివృద్దే లక్ష్యం

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**గొల్లపల్లి, ప్రభాతవార్త :**

గొల్లపల్లి మండలం అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు.మండలంలోని చందోలి మరియు గొల్లపల్లి గ్రామాల్లో నిర్వహించిన స్థానిక ఎన్నికల ప్రచార సభలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంక్షేమ పాలన



వ ం రి ం త బలోపేతమైందని ప్రజల నిత్యావసరాలు, జీవన భద్రత దృష్టిలో పెట్టుకుని అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి చేరుతు న్నాయని అన్నారు. గొల్లపల్లి మండలంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు.మండల సమగ్ర అభివృద్ధి కోసం స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు మంత్రి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# ఒక్క అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

## సర్పంచ్ అభ్యర్థి ఆవుల జమునసత్యం

**గొల్లపల్లి, ప్రభాతవార్త :**



గొల్లపల్లి గ్రామ సర్పంచ్‌గా ఒక్క అవకాశం కల్పిస్తే గ్రా మాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపి స్తానని నాయకు రాలుగా కాకుండా సేవకు రాలుగా పని చేస్తానని గొల్లపల్లి సర్పంచ్ అభ్యర్థి ఆవుల జమున సత్యం ఓటర్లను అభ్యర్థించారు. ప్రతిరోజు గడపగడపకు వెళుతూ యువ కులను , మహిళలను,గ్రామ ప్రజలను కలుస్తూ ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఓటర్లను అభ్యర్తిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు.అన్ని వర్గాల ప్రజలు తనను ఆదరిస్తున్నారని గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.బహుజన బిడ్డగా గ్రామానికి సేవ చేయటానికి ముందుకు వచ్చానని ఆశీర్వదించి ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.తన భర్త ఆవుల సత్యం విస్తృతంగా సామాజిక సేవ చేస్తూ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ముందుంటారని అలాగే ఎంపీటీసీ, వైస్ ఎంపీపీ గా గత ఐదు సంవత్సరాల కాలంలో గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలతో పాటు పలు కుల సంఘ భవనాల నిర్మాణాలకు నిధులు వచ్చేలా కృషి చేయటంతో పాటు యువతకోసం ప్రభుత్వ పాఠశాలలో ఓపెన్ జిమ్ ఏర్పాటుకు కృషి చేశారని గ్రామంలో ఉన్న సమస్యలపై పూర్తి అవగాహన ఉందని దీర్ఘకాలంగా ఉన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గ్రామ అభివృద్దే లక్ష్యంగా పని చేస్తానని ఒక్కసారి అవకాశం కల్పించి సర్పంచ్ గా ఉంగరం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.




# ఆర్టీసీ బస్సు ఢీ కొట్టిన దుర్ఘటనలో..

## మృత్యువుతో పోరాడి న వ్యక్తి మృతి

**ప్రభాతవార్త ఏటూరునాగారం డిసెంబర్ 15:**



ఏటూరునాగారం మండలంలోని, చిన్నబోయినపల్లి గ్రామంలో ఈ నెల 8 వ తారీకు సోమవారం రోజున జాతీయ రహదారి 163 పై సూపర్ లక్సరీ ఆర్టీసీ బస్సు అతి వేగంతో ద్విచక్ర వాహనాన్ని ఢీకొని, రహదారి పక్కనున్న ఇంట్లోకి దూసుకెళ్లి న ఘటనలోద్విచక్ర వాహనం పై వస్తున్న తండ్రీ కొడుకులిద్దరిలో తండ్రీ సంజీవరెడ్డి (60) అక్కడికక్కడే మృతి చెందగా, కొడుకు భరత్ రెడ్డి కి తీవ్ర గాయాలవడంతో 108 ద్వార ఏటూరునాగారం ఏరియా ఆసుపత్రికి తరలించారు,సీరియస్ గా ఉండటంతో అక్కడినుండి ఎం జి ఎం కు మెరుగైన చికిత్స కోసం తరలించారు. అప్పటినుండి మృత్యుతో పోరాడి న కాసం భరత్ రెడ్డి (38) సోమవారం తెల్లవారుజామున తుది శ్వాస విడిచాడు, మృతునికి భార్య, కుమార్తె, ఉన్నారు , ప్రమాదంలో లో తండ్రి కొడుకులు మృతి చెందడంతో కుటుంబ పెద్దదిక్కును కోల్పోవడంతో ఆ కుటుంబం కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు , దీంతో పెద్ద వెంకటాపురం గ్రామంలో లో విషాద ఛాయలు అలుముకున్నాయి,

# చిట్యాల సర్పంచ్ ని అభినందించిన బిఆర్ఎస్ శ్రేణులు

**చిట్యాల, డిసెంబర్ 15 ప్రభాతవార్త:**



చిట్యాల గ్రామపంచాయతీ సర్పంచ్ గా గెలుపొందిన తోటమ్ లక్ష్మి అంతయ్యను బి ఆర్ఎస్ శ్రేణులు సోమవారం కలిశారు. బి ఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తౌటం లక్ష్మి అంతయ్యలు సమీప అభ్యర్థిపై భారీ మెజార్టీతో గెలుపొందడంతో హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్, మండల అధ్యక్షుడు అల్లం రవీందర్, మండల ప్రధాన కార్యదర్శులు ఏరుకొండ రాజేందర్, రవీందర్ రావు, టౌన్ అధ్యక్షులు బుర్ర శ్రీధర్ గౌడ్, నాయకులు పాండ్రాల వీరస్వామి, పెరుమాండ్ల రవీందర్, ల్యాండే శివాజీ, వార్డు సభ్యుడు జట్టి కుమార్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వార్డు సమస్యల పరిష్కారానికి కృషి

## గొల్లపల్లి 7వ వార్డు అభ్యర్థి ముస్కు రవళిక శ్రీపాల్ రెడ్డి

**గొల్లపల్లి, ప్రభాతవార్త :**

అవకాశం కల్పించి గొల్లపల్లి మండల కేంద్రంలోని 7 వ వార్డు సభ్యురాలుగా గెలిపిస్తే వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గొల్లపల్లి ఏడవ వార్డు అభ్యర్థి ముస్కు రవళిక శ్రీపాల్ రెడ్డి అన్నారు.వార్డులో గల సమస్యలపై తనకు పూర్తిగా అవగాహన ఉందని అవకాశం ఇచ్చి 7 వ వార్డు లో గెలిపిస్తే వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్టూలు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వార్డులో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను ఓటు అభ్యర్థిస్తున్నారు. వార్డులో పారిశుద్ధం,నీటి,వీధి లైట్ల ఏర్పాటుకు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అవకాశం ఉన్న చోట సీసీ రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తానని స్టూలు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని అభ్యర్థించారు.




## బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి

**-పోలీస్ సిబ్బందికి ఎస్పీ సంకీర్త్ దిశా నిర్దేశం**

**-ఎన్నికల సన్నద్ధత, మేడిగడ్డ బ్యారేజీ పరిశీలన**

మహదేవపూర్, డిసెంబర్ 15, ప్రభాతవార్త

ఎన్నికల విధుల గురించి మహాదేవపూర్ పోలీస్ స్టేషన్‌ను జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఎస్పీ పోలీస్ అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎస్పీ మాట్లాడుతూ..ఎన్నికల సమయంలో పాటించవలసిన జాగ్రత్తలు, తగిన సూచనలు చేశారు. సిబ్బంది అందరూ బాధ్యత యుతంగా, విధులు నిర్వహించాలని అన్నారు. అలాగే మెడిగడ్డ బ్యారేజ్‌ని కూడా సందర్శించారు. ఈ కార్యక్రమంలో కాటారం డిఎస్పీ ఎ.సూర్యనారాయణ, మహాదేవపూర్ సిఐ ఎన్.వెంకటేశ్వర్లు, మహాదేవపూర్ ఎస్సై కె.పవన్ కుమార్, ఎస్సై-2 సాయి శశాంక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## గెలుపు బాటలో సర్పంచ్ అభ్యర్థి జగదీశ్వర్ రెడ్డి

**-ఫుట్‌బాల్ గుర్తుతో దూసుకుపోతున్న సర్పంచ్ అభ్యర్థి బాల్నే**

**-గ్రామంలో ప్రజలు, మహిళలతో భారీ ర్యాలీ**

**-ర్యాలీకి ప్రజలలో అపూర్వ స్పందన**

కాటారం, డిసెంబర్ 15, ప్రభాతవార్త

గ్రామ పంచాయతీ మూడవ దశ ఎన్నికల పోరులో ముఖ్యంగా 'ఫుట్‌బాల్' గుర్తుతో పోటీ



చేస్తున్న కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బాల్నే జగదీశ్వర్ రెడ్డి గెలుపు బాటలో దూసుకుపోతున్నారు. సోమవారం ప్రచారం చివరి రోజులో భాగంగా చిదినేపల్లి గ్రామ పంచాయతీ మొత్తం సుమారు 600మందితో



కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ నిర్వహణతో ప్రజలు, మహిళలు, యువతలో అపూర్వ స్పందన లభించింది. సర్పంచ్ అభ్యర్థి జగదీశ్వర్ రెడ్డి ప్రచారం తారాస్థాయికి చేరింది. గెలుపు ధీమాతో ఉన్న సర్పంచ్ అభ్యర్థి సోమవారం ఉదయం తన మద్ధతుదారులు, గ్రామస్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. వందలాది మంది ఓటర్లు స్వచ్ఛంధంగా పాల్గొని అభ్యర్థికి తమ మద్ధతు తెలిపారు. మేళతాళాలు, నిఆనదాల మధ్య సాగిన ప్రచారంలో, గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అభ్యర్థి హామీ ఇచ్చారు. పార్టీలకతీతంగా తనను గెలిపించాలని కోరుతూ, అభ్యర్థి ఇంటింటికి తిరుగుతూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. సర్పంచ్ ఎన్నికలు పార్టీ గుర్తులు లేకుండా జరుగుతున్నప్పటికీ ప్రధాన పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బాల్నే జగదీశ్వర్ రెడ్డిని అభ్యర్థులను రంగంలోకి దింపాయి. అయితే ఫుట్‌బాల్ గుర్తుతో పోటీ చేస్తున్న అభ్యర్థి బాల్నే జగదీశ్వర్ రెడ్డి అన్ని వర్గాల నుంచి మద్ధతు లభిస్తుంది. ఈసందర్భంగా సర్పంచ్ అభ్యర్థి బాల్నే జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ..తన గుర్తు 'ఫుట్‌బాల్' ఇప్పటికే ప్రజల్లోకి బలంగా వెళ్లిందని, ప్రజలు 'ఫుట్‌బాల్' గుర్తుకు ఓటు వేసి ఆదరిస్తారని, అత్యధికంగా మెజారిటీ ఓటర్లు తనకే ఓటు వేస్తారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో చిదినేపల్లి గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు, అన్ని వర్గాల ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎన్నికల్లో ఎలాంటి సమస్య తలెత్తకుండా చూడాలి

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎల్.విజయలక్ష్మీ**

కాటారం, డిసెంబర్ 15, ప్రభాతవార్త

కాటారం ఎంపిడివో కార్యాలయంను సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎల్.విజయలక్ష్మీ సందర్శించి ఎలక్షన్‌కు సంబంధించిన ఏర్పాట్లు



గురించి, కౌంటింగ్ ఏర్పాట్ల గురించి తగు సూచనలు చేశారు. పోస్టల్ బ్యాలెట్ వద్ద కూడా పరిశీలించారు. ఎలక్షన్‌లో ఎటువంటి సమస్యలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటారం ఎంపిడివో అద్దూరి బాబు, యంపివో పిల్లి వీరస్వామి, ఆర్‌ఓలు, యంపిడివో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బాకీకార్డుపై కాంగ్రెసోళ్లను నిలదీయాలే

**-ప్రజల పక్షాన పోరాటం చేసేది బీఆర్ఎస్ సర్పంచ్‌లే**

**-కేదారి గీత గెలుపుతోనే మహాదేవ్‌పూర్ అభివృద్ధి సాధ్యం**

**-40ఏండ్లు ఓట్లేస్తే మన గురించి ఆలోచన చేయని ఎమ్మెల్యే శ్రీధర్**

**-కాంగ్రెస్‌ను గుడ్డిగా నమ్మితే మోసపోయి గోసపడక తప్పదు**

**-మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

మహదేవపూర్, డిసెంబర్ 15, ప్రభాతవార్త

ఆనాడు అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అనేక పథకాలు ఇస్తామంటూ ఇచ్చిన బాకీ కార్డులపై సర్పంచ్ ఎన్నికల్లో వచ్చే కాంగ్రెసోళ్లను నిలదీయాల్సిన అవసరం ఉందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు. మహాదేవపూర్ సర్పంచ్ అభ్యర్థిగా బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన కేదారి గీత ఎన్నికల ప్రచారంలో భాగంగా



సోమవారం మహదేవపూర్ మండలంలో ఆయన పాల్గొని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నియోజకవర్గంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో అనేక గ్రామాల్లో బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థులకే పట్టం కట్టారని, కొన్ని చోట్ల ఒకటి రెండు ఓట్ల తేడాతో ఓడిపోయారని అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా రెండేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం వృధా చేసిందని, రాబోయే రోజుల్లో ప్రజలపక్షాన నిలబడి పోరాటం చేసేది బీఆర్ఎస్ సర్పంచ్‌లేననే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. మహాదేవపూర్ గ్రామ అభివృద్ధి కేవలం గీత తోనే సాధ్యమని, సమ్మక్క సారలమ్మ పోరాట స్పూర్తి కల్గిన గీతకి ఈ ప్రాంత అభివృద్ధిపై ఎంతో పట్టుదల ఉందన్నారు. ఆమె సర్పంచ్ అయితే ఎవరితో పని ఉండదని, మహిళలు సర్పంచ్‌లు అయితే వారి కుటుంబ సభ్యులే ఎక్కువగా రాజకీయాలు చేస్తుంటారని, కానీ గీత మాత్రం అలా కాదని, ఒక కార్యాచరణతో ముందుకు వచ్చిందని ఆయన వివరించారు. చత్తీస్‌ఘడ్ సరిహద్దుల్లోని పలిమెల మండల బిడ్డలు ప్రభుత్వం, డబ్బులు పంపిణీ చేసినా, పోరాటం చేసి ప్రజలపక్షాన నిలబడ్డారని, ఒకటి రెండు ఓట్ల తేడాతో ఓడారని ఆయన కొనియాడారు. మరికొన్ని చోట్ల వందల ఓట్ల మెజార్టీ వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లయినా తట్టెడు మట్టి పోయలేదని, అనేక పథకాలు అమలు చేయలేదన్నారు. మనం ఓట్లు వేసి గెలిపించిన ఎమ్మెల్యే ఈనాడు మంత్రిగా ఉండి అనేక పనులు చేయడం ఆయన చేతుల్లో ఉన్నా కనీసం చేయడం లేదన్నారు. సహజ వనరులు ఉన్నా ఈ ప్రాంతానికి ఒక ఫ్యాక్టరీ తీసుకురావాలని, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పించాలనే ఆలోచన చేయడం లేదని, ప్రజల ఓట్లతో 40ఏండ్లుగా గెలుస్తున్నా మన ఆకలి, కష్టాల గురించి బాగోగుల గురించి ఆలోచన చేయడం లేదని విమర్శించారు. సర్పంచ్ ఎన్నికల సందర్భంగా గ్రామాల్లో ఇద్దరు అభ్యర్థులను పెట్టి కొట్లాట పెట్టిస్తున్నాడని ఆరోపించారు. ప్రతిసారి కాంగ్రెసోళ్ల మాటలు గుడ్డిగా నమ్మిపోతున్నామని, మళ్లీ నమ్మి మోసపోయి గోసపడవద్దని, ప్రజాస్వామ్యం బతికి ఉండాలంటే గొప్పగా ఆలోచన చేయాలన్నారు. చైతన్యవంతురాలైన గీత గెలుపుతో మహాదేవపూర్‌కు మంచిరోజులు వస్తాయని, ప్రజల పక్షాన నిలబడి పోరాడే సత్తా ఉందన్నారు. కోట రాజబాపు సర్పంచ్‌గా ఉన్న సమయంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నానని, అయినా ఇక్కడ అభివృద్ధి చేశానని అన్నారు. చౌకిదారు చౌరస్తా, బస్టాండ్‌లను అభివృద్ధి చేశానని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో మా సారు గెలిస్తే పథకాలు వస్తాయని కాంగ్రెసోళ్లు చెప్పారని, కానీ మానీఫెస్టో రాసిన మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ ఒక్కటి అమలు చేయకుండా నలుబై ఏండ్లు ఇక్కడి ప్రజలను రెండేళ్లుగా రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నాడని దుయ్యబట్టారు. మానీపెస్టోలో ప్రకటించిన పథకాలతో ఓ ఆడబిడ్డకు అరువై వేలు, వికలాంగుడికి రూ.48వేలు, ఓ అవ్వకు రూ.48వేలు, విద్యార్థులకు స్కూటీలు, కళ్యాణ లక్ష్మి ్మ లబ్దిదారులకు తులం బంగారం బాకీ ఉన్నారని ఆయన గుర్తు చేశారు. రైతులకు బోనస్ పేరుతో మోసం చేశారని, ఇప్పటికి బోనస్ ఇవ్వడం లేదని, కౌలు రైతులు, ఆటోవాళ్లకు రూ.12వేలు ఇయ్యలేదన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరిని మానీఫెస్టో పేరుతో మోసం చేశారని, బాకీ కార్డును నిలదీయాలంటే బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థులను సర్పంచ్‌లుగా గెలిపించుకోవాలన్నారు. చిన్న కాళేశ్వరం కాలువలు వద్దని రైతులు మొరపెట్టుకుంటే ఆనాడు భూములు ఎట్లా తీసుకుంటరని మాట్లాడిన ఎమ్మెల్యే మళ్లీ ఈనాడు ఖచ్చితంగా భూములు తీసుకోవాలంటున్నాడని, కమీషన్‌ల కోసం ఆనాడు చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులు మొదలు పెట్టి రోడ్లపైనే పైపులు వదిలేశారని, మళ్లీ కమీషన్‌ల కోసం చిన్న కాళేశ్వరం మొదలు పెట్టిండ్లని ఆయన ఆరోపించారు. మళ్లీ అధికారం ఇస్తే భూములు గుంజకుని పైపులైన్‌లు వేస్తారని, అలా జరుగకూడదంటే వీరనారిలా గళం విప్పే గీతని సర్పంచ్‌గా గెలిపించుకోవాలని 'ఉంగరం' గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కేదారి గీత, మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, బిఆర్ఎస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాండ్ పేపర్‌తో అభ్యర్థి ఇంటింటా ప్రచారం

చెన్నారావుపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త



గ్రామ అభివృద్దే లక్ష్యంగా పనులు ప్రజల్లో మరింత నమ్మకాన్ని పెంచేలా ఓ సర్పంచ్ అభ్యర్థి ఏకంగా బాండ్ పేపర్ తో వినూత్నంగా ప్రచారం చేస్తున్న సంఘటన మండలంలోని పాత ముగ్దుంపురం గ్రామంలో నెలకొంది.గ్రామానికి చెందిన ననుమాస కరుణాకర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ బలపరచగా సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచారు.కాగా గ్రామంలో రానున్న ఐదేళ్లలో చేపట్టాల్సిన పనులు,అభివృద్ధి లో పెండింగ్ లో ఉన్న సమస్యలు వంటి పలు అంశాలను బాండ్ పేపర్లో లిఖితపూర్వకంగా నమోదు చేశారు.అట్టిపత్రాన్ని స్థానిక బొడ్రాయి వద్ద ప్రమాణం చేసి గ్రామస్తులకు హామీ ఇచ్చారు.ప్రజలు తనకు అండగా నిలిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసి అగ్రస్థానంలో నిలుపుతానన్నారు.ఇందుకు గ్రామస్తుల నుండి తగిన స్పందన లభించడంతో అభ్యర్థి కార్యకర్తలతో ప్రచారంలో నిమగ్నమయ్యారు.

## పంచాయతీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

**ఎంపీడీవో వెంకట సాయి శివానంద్**

చెన్నారావుపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త



గ్రామపంచాయతీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంపీడీవో వెంకట సాయి శివానంద్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ మండలంలో మొత్తం 30 గ్రామాలకు గాను ఒక గ్రామంలో ఏకగ్రీవం కాగా ఇరవై తొమ్మిది గ్రామాల్లో ఎన్నికలు 90 మంది సర్పంచ్ అభ్యర్థులు బరిలో ఉన్నారన్నారు. అలాగే మొత్తం 258 వార్డు స్థానాలకు గాను 35 వార్డుల్లో ఏకగ్రీవం కాగా 223 వార్డులకు 564 మంది పోటీలో ఉన్నారన్నారు. అలాగే మండలంలో మొత్తం ఐదు జోన్లకు ఐదు జోనల్ ఆఫీసర్లు, 8 రూట్ లకు 8 మంది రూట్ ఆఫీసర్లు విధుల్లో ఉన్నారన్నారు. పోలింగ్ అధికారులు 650 మంది,52 మంది వెబ్ కాస్టింగ్ సిబ్బంది, నలుగురు మైక్రో అబ్జర్వర్లు, 29 మంది రిటర్నింగ్ అధికారులు,250 మంది పోలీస్ సిబ్బంది, 70 మంది పంచాయతీ సిబ్బంది విధుల్లో ఉంటారన్నారు.అలాగే అన్ని పోలింగ్ కేంద్రాలలో సిబ్బందికి విధులు కేటాయించడం జరిగిందని వారంతా ఈనెల 16న ఉదయం వీధుల్లో చేరుతారన్నారు.అలాగే ఎలాంటి ఇబ్బందులు సమస్యలు లేకుండా నిరంతరం పర్యవేక్షణ చేస్తామన్నారు.

## ఎన్నికల నేపథ్యంలో అంతర్‌రాష్ట్ర సరిహద్దుల్లో కట్టుదిట్టమైన భద్రత

**-అక్రమ రవాణా, నగదు, మద్యం తరలింపును అడ్డుకోవాలి..**

**-శాంతి భద్రతల పరిరక్షణకు ముందస్తు చర్యలు..**

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

**-కాళేశ్వరం అంతర్‌రాష్ట్ర చెక్‌పోస్ట్‌ను తనిఖీ చేసిన ఎస్పీ**

మహదేవపూర్, డిసెంబర్ 15, ప్రభాతవార్త



మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కాళేశ్వరం అంతర్‌రాష్ట్ర చెక్‌పోస్ట్‌ను జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా చెక్‌పోస్ట్ వద్ద చేపడుతున్న వాహన తనిఖీలు, అనుమానాస్పద వ్యక్తుల పర్యవేక్షణ, ఎన్నికల నియమావళి అమలు తీరును పరిశీలించారు.ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అంతర్‌రాష్ట్ర సరిహద్దుల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల సమయంలో అక్రమ రవాణా, నగదు, మద్యం తరలింపును అడ్డుకునేందుకు నిరంతర తనిఖీలు కొనసాగించాలని సూచించారు. జిల్లాలో శాంతిభద్రతలకు భంగం కలగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వారి వెంట కాటారం డిఎస్పీ ఎ.సూర్యనారాయణ, మహదేవపూర్ సిఐ ఎన్.వెంకటేశ్వర్లు, కాళేశ్వరం ఎస్సై గన్‌రెడ్డి తమాష రెడ్డి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ఆదర్శ హైస్కూల్‌లో ప్రజాస్వామ్య పాఠాలు

**-విద్యార్థులతో మాక్ పోలీంగ్ నిర్వహణ**

**-మాక్ పోలీంగ్‌తో ఎన్నికల ప్రక్రియపై విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవం**

**-ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని ర్యాలీ ద్వారా సందేశం**

కాటారం, డిసెంబర్ 15, ప్రభాతవార్త




విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు పెంపొందించడంతో పాటు ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన కల్పించాలనే లక్ష ్యంతో మండలకేంద్రంలోని ఆదర్శ హై స్కూల్‌లో సోమవారం మాక్ పోలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులే అభ్యర్థులు, పోలింగ్ అధికారులు, సిబ్బంది పాత్రలు పోషిస్తూ ఎన్నికల ప్రక్రియను ప్రత్యక్షంగా అనుభవించారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా బ్యాలెట్ బాక్సులు, ఓటర్ల గుర్తింపు ప్రక్రియ, ఓటింగ్ గదులు వంటి అంశాలను ప్రదర్శించి ఓటింగ్ విధానాన్ని సులభంగా అర్థమయ్యేలా వివరించారు. మాక్ పోలింగ్‌కు ముందుగా విద్యార్థులు ఓటు హక్కు ప్రాధాన్యతపై ప్లకార్డులు ప్రదర్శిస్తూ గ్రామ పురవీధుల గుండా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రేపు జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ జనగామ కరుణాకర్ రావు మాట్లాడుతూ..ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఎంత ముఖ్యమో, ఎన్నికల ప్రక్రియ ఎలా జరుగుతుందో స్పష్టంగా అవగాహన పొందుతారని అన్నారు. భవిష్యత్తులో బాధ్యతాయుతమైన ఓటర్లుగా విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఇవి ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ జనగామ కృషిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లాలో మూడో దశ ఎన్నికలకు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లు

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో

కాటారం సబ్ డివిజన్ పరిధిలో డిసెంబర్ రేపు జరగనున్న మూడో విడత పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, శాంతియుత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టిందని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అన్నారు. కాటారం సబ్ డివిజన్‌లోని మహాదేవపూర్, కొయ్యూరు, కాటారం, మహముత్తారం మండలాల్లో పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. నేటి (15-12-2025) సాయంత్రం 5గంటల నుండి సైలెంట్ పీరియడ్ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. కావున పోలింగ్ పూర్తయ్యే వరకు ఎలాంటి ఎన్నికల సభలు, సమావేశాలు, ఇంటింటా ప్రచారం, లౌడ్‌స్పీకర్ల వినియోగం, ర్యాలీలు, బైక్ ర్యాలీల నిర్వహణ పూర్తిగా నిషేధించబడిందన్నారు. పోలింగ్ కేంద్రాల 100 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుంపులుగా చేరడం పూర్తిగా నిషేధమని తెలిపారు. అలాగే పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో ప్రచారం చేయడం, ఓటర్లను ప్రలోభపెట్టే చర్యలకు పాల్పడటం నిషేధమన్నారు. అభ్యర్థులు పోలింగ్ కేంద్రానికి 200 మీటర్లకు వెలుపల ఒకే ఒక్క సహాయక బూత్‌ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పోలింగ్ స్టేషన్ ప్రాంగణంలో లేదా 100 మీటర్ల పరిధిలో మొబైల్ ఫోన్లు తదితర ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. అక్రమ మద్యం రవాణా, నిల్వ లేదా విక్రయాలకు పాల్పడిన వారిపై, అలాగే మద్యం, డబ్బు లేదా ఇతర ప్రలోభాలు పంపిణీ చేసిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో అలజడులు సృష్టించేందుకు ప్రయత్నించినా, సామాజిక మాధ్యమాల్లో తప్పుడు లేదా విద్వేషపూరిత ప్రచారాలు నిర్వహించినా, అటువంటి వారిపై కేసులు నమోదు చేసి, అవసరమైతే షీట్ కూడా ఓపెన్ చేయడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ ముగిసిన అనంతరం విజయోత్సవ ర్యాలీలు, సంబరాలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని పేర్కొన్నారు.




## ఎన్నికల విధులు అత్యంత కీలకమైనవి

**-జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ**

**-రెండవ దశ ఎన్నికల విధులకు గైర్హాజర్ సిబ్బందికి షోకాజ్ నోటీసులు..**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో



ఎన్నికల విధులు అత్యంత కీలకమైనవని, ఇవి చట్టబద్ధమైన బాధ్యతలని 2వ దశ గ్రామ పంచాయతీ ఎన్నికల విధులకు గైర్హాజరు అయిన సిబ్బందికి షోకాజ్ నోటీస్ జారీ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.2వ దశ జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికల విధులకు గైర్హాజరు అయిన 73 మంది పిఒ, ఓపిఓలకు సోమవారం షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఎన్నికల విధులకు హాజరు కాకపోవడం తీవ్రంగా పరిగణించబడుతుందని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో రెండో దశ పోలింగ్ సమయంలో విధులకు హాజరు కాని సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేసి, ఎందుకు ఎన్నికల సంగం నిబంధనలు మేరకు క్రమశిక్షణ చర్యలు తీసుకోకూడదో వివరణ ఇవ్వాలని ఆదేశించినట్లు తెలిపారు. నిర్దేశిత గడువులోపు సరైన వివరణ ఇవ్వని పక్షంలో ఎన్నికల నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 17వ తేదీన జరుగనున్న 3వ దశ ఎన్నికలకు విధులు కేటాయించిన సిబ్బంది తప్పనిసరిగా విధులకు హాజరు కావాలని, గైర్హాజరు అయితే చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టంచేశారు.

## ఎన్నికల సిబ్బందికి మూడవ విడత ర్యాండమైజేషన్ పూర్తి..

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో



మూడవ విడత జరుగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహణకు విధులు కేటాయించిన సిబ్బందికి మూడవ విడత ర్యాండమైజేషన్ నిర్వహించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.కాటారం,మల్హర్, మహదేవపూర్, మహాముత్తారం మండలాల్లో 3వ విడత జరుగనున్న పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఈనెల 17వ తేదీన ఎన్నికల విధులు నిర్వహించే పిఓ, ఓపిలకు సోమవారం ఐడిఓసి కార్యాలయంలో మూడవ విడత ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలను కేటాయించినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనలను పాటిస్తూ ర్యాండమైజేషన్ నిర్వహించినట్లు తెలిపారు. ఏకగ్రీవమైన సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్ జరపాల్సిన అవసరం లేకపోవడం వల్ల ర్యాండమైజేషన్ ప్రక్రియలో మినహాయింపు కల్పించామని తెలిపారు. స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని, ర్యాండమైజేషన్ ద్వారా సిబ్బందిని కేటాయించినట్లు ఆయన స్పష్టంచేశారు. 20 శాతం సిబ్బందిని రిజర్వ్ లో ఉంచుతూ ర్యాండమైజేషన్ చేసినట్లు ఆయన తెలిపారు. అదనపు కలెక్టర్లు పడాల అశోక్ కుమార్, ఎల్.విజయలక్ష్మి ్మ, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** జిల్లాలో మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ర్యాండమైజేషన్ విధానంలో పోలింగ్ స్టేషన్ల వారీగా ఎన్నికల సిబ్బంది కేటాయింపు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో మూడవ విడతలో ఎన్నికలు జరుగనున్న కన్నాయిగూడెం, వాజేడు, వెంకటాపురం మండలాల పోలింగ్ సిబ్బంది మూడవ విడత ర్యాండ మైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టి.ఎస్., జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ సమక్షంలో నిర్వహించారు.ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ నిర్వహించిన ఈ ప్రక్రియను కలెక్టర్, అబ్జర్వర్లు నిశితంగా పరిశీలించారు. ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పి.ఓలను ర్యాండ మైజేషన్ ద్వారా కేటాయించారు. స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని, ర్యాండమైజేషన్ ద్వారా స్థానికేతర సిబ్బందిని పోలింగ్ విధుల కోసం ఎంపిక చేశారు. అనంతరం ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ తో సమీక్షించారు. గ్రామ పంచాయతీ మూడవ విడత ఎన్నికలు నిర్వహించే మండలాల్లో బ్యాలెట్ బాక్సులు, పోస్టల్ బ్యాలెట్ల తరలింపు, ఎన్నికల సంబంధించిన ఏర్పాట్లపై చర్చించారు.

# 3వ దశ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పొరపాట్లకు తావు లేకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలి

ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు.

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.





**ప్రభాతవార్త వాజేడు** 3వ దశ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పొరపాట్లకు తావు లేకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని, ఎన్నికల విధుల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదేశించారు. సోమవారం వాజేడు, ఎంపీడీవో కార్యాలయం లో మూడవ విడ తగ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా మండల ప్రత్యేక అధికారి, తహసిల్దార్, ఎంపీడీవో, ఎంపీఓ, జోనల్ ఆఫీసర్స్, ఆర్వోలు, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంలలో కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికలను పకడ్బందీగా, పారదర్శకంగా, నిబంధనలు పాటిస్తూ ఎన్నికల విధులు నిర్వహించాల్సిన అవసరాన్ని అధికారులు గుర్తుంచుకోవాలని సూచించారు. అధికారుల ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన బాధ్యతలను సమయానికి పూర్తి చేసి, పోలింగ్ డే రోజున ఎలాంటి లోపాలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో ఎన్నికల సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని , అధికారులు విధులకు గైహాజరైతే చర్యలు తీసుకుంటామని, పోలింగ్ సిబ్బంది చెక్ లిస్ట్ ప్రకారం ఓటింగ్ మెటీరియల్ క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని అన్నారు. సర్పంచ్, వార్డు మెంబర్ బ్యాలెట్ పేపర్స్ క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణ కౌంటింగ్ పూర్తయిన వెంటనే సిబ్బంది జాగ్రత్తగా సీల్ వేసి సామాగ్రిని డిపాజిట్ చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. సమస్యాత్మకమైన ప్రాంతాలలో సిగ్నల్ అందుబాటులో ఉన్న పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ద్వారా ఎన్నికల సరళిని పర్యవేక్షిస్తున్నామని, సిగ్నల్ అందుబాటులో లేని పోలింగ్ కేంద్రాలలో వీడియోగ్రఫీ ద్వారా మైక్రో అబ్జర్వర్ పరిశీలనలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 3వ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బంది ఉదయం 10 గంటల వరకు పంపిణీ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పంపిణీ. కేంద్రాల్లో మెటీరియల్ తీసుకున్న సిబ్బంది కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకుని 17వ తేదీన ఉదయం 7 గంటల నుండి పోలింగ్ ప్రక్రియ ప్రారంభించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పోలింగ్ ఉదయం 7 గంటల నుండిమధ్యాహ్నం ఒంటి గంట వరకు జరుగుతుందని తెలిపారు. తదుపరి ఖచ్చితంగా మధ్యాహ్నం 2గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించాలని ఆదేశించారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో వీల్ చైర్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. 2 గంటలకు ప్రారంభం కావాల్సిన ఓట్లు లెక్కింపు ఆలస్యం జరిగితే తెలియచేయాలని, ఆలస్యానికి కారణాలు తెలియచేస్తూ ఎన్నికల సంఘానికి తెలియచేయాల్సి ఉంటుందని తెలిపారు. కౌంటింగ్ పూర్తి అయిన వెంటనే సాధారణ ఎన్నికల పరిశీలకుల అనుమతితో డిక్లర్ చేయాలని తెలిపారు.ప్రజలందరూ ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా గ్రామాభివృద్ధి కోసం తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ వాజేడు మండల కేంద్రం లోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లోని పోలింగ్ సామాగ్రిని పరిశీలించారు.ఈ కార్యక్రమాల్లో మండల ప్రత్యేక అధికారి సర్దార్ సింగ్,తహసీల్దార్ శ్రీనివాస్,ఎంపీడీవో విజయ ఎంపీఓ శ్రీకాంత్ నాయుడు,జోనల్ ఆఫీసర్స్, ఆర్వోలు, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సింహసాగర్ ప్రాజెక్టు పరిశీలించిన చైర్మన్ తోట రమేష్

మంగపేట డిసెంబర్15, ప్రభాతవార్త.

బీ ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు సూచనల మేరకు మంగపేట మండలంలోని నర్సింహా సాగర్ మల్లూరు ప్రాజెక్టు పురేడు పల్లి ప్రాజెక్టు లాక్ లు పర్యవేక్షణ చేసిన రైతులను సమస్య అడిగి తెలుసుకున్నారు. మంగపేట మండల పి ఏ సీ ఎస్ చైర్మన్ తోట రమేష్, ములుగు జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బాడిశ నాగరమేష్. శనివారం రోజు జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణు బాబుని పురేడు పల్లి గ్రామ రైతులు మల్లూరు ప్రాజెక్టు నుండి నీళ్లు రావడం లేదు లాకుల్లో మట్టి ఇరుక పట్టింది అని వ్యసాయానికి నీళ్లు రావడం లేదని చెప్పడంతో స్పందించిన లక్ష్మణ్ బాబు జిల్లా కలెక్టర్ కి ఫోన్ చేసి ఏన్ డి ఆర్ ఆఫ్ బృందలను పంపిస్తానని చెప్పారు. సోమవారం మల్లూరు ప్రాజెక్టు కు ఎన్ డి ఆర్ ఎఫ్ బృందలను పంపడంతో మండల చైర్మన్ తోట రమేష్, బాడిశ నాగరమేష్ రైతుల పిలుపుతో వచ్చి పర్యవేక్షణ చేయడం జరిగింది వీరి వెంట వైస్ చైర్మన్ కడబోయిన నరేందర్, శ్రీనివాస్, నవీన్, సంతోష్, సోషల్ మీడియా వారియర్ మునిగేల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## దుర్గం రమణయ్యపై దాడి అవివేకమైనచర్య.

తీవ్రంగా ఖండిస్తున్న దళిత సంఘాలు



**మంగపేట డిసెంబర్15, ప్రభాతవార్త.** మంగపేట మండల కేంద్రంలోని ఎస్సి కమ్యూనిటీ హాల్ లో సోమవారం దళిత సంఘాల ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యతిధిగా పరికి శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా తడ్వాయిలో ఏటూర్ నాగారం మాజీ ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య పై జరిగిన దాడిని తీవ్రంగా. ఖండిస్తున్నామని ప్రజాసామ్య దేశములో రాజకీయాన్ని రాజకీయంగా ఎదుర్కోవాలి తప్ప బౌతిక దాడులు చెయ్యడం పిరికి పంథా చర్యగా అభివర్ణించారు. దుర్గం రమణయ్య పై జరిగిన దాడి యావత్ తెలంగాణ దళితులపై జరిగిన దాడిగా భావించాల్సిగా అభివర్ణించారు. దాడి చేసిన వారు ఎంతటి వారు ఐనా చట్ట ప్రకారముగా శిక్షించాలని, లేని యెడల దళిత సంఘాల తరుపున ఆందోలనలు చేస్తామని వారు హెచ్చరించారు. .ప్రస్తుత సమాజంలో కూడ దళితులపై జరుగుతున్న దాడులు అపటంలో ప్రభుత్వాలు విపలం అవుతున్నాయి అని అన్నారు.. దళిత సంఘాల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు. ఏడిఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ పరికి శ్రీనివాస్ మాలమహానాడు మండల అధ్యక్షులు మంచాల నాగేంద్రబాబు గుగ్గిళ్ల సురేష్ ఎమ్మార్పియస్ జిల్లా నాయకుడు నేతకాని సంఘం జిల్లా ఉపాధ్యాక్షులు పూసల నర్సింహారావు టి ఎమ్మార్పియస్ జిల్లా అధ్యక్షులు గాజర్ల రాజు కూకట్ల శ్రీనివాస్ రావుల శేషి తదితరులు పాలుగోన్నారు.

## రామప్ప దేవాలయంలో ఇరుముడితో శబరిమలై బయలుదేరిన అయ్యప్ప భక్తులు

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** అత్యంత భక్తి శ్రద్ధలతో నియమ నిబంధనలతో 41 రోజులు దీక్ష పూర్తి చేసుకొని రామప్ప దేవాలయం సన్నిధి నుండి అయ్యప్ప భక్తులు బయలుదేరారు . సోమవారం ప్రపంచ ప్రసిద్ధిగాంచిన యునెస్కో గుర్తింపు పొందిన ప్రముఖ శైవ క్షేత్రం పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయాన్ని వందలాదిగా అయ్యప్ప భక్తులు దర్శించుకున్నారు. అందులో భాగంగా రామప్ప దేవాలయంలోని రామలింగేశ్వర స్వామికి అయ్యప్ప భక్తులు ప్రత్యేక పూజలు చేసి ఇరుముడితో శబరిమలై యాత్రకు బయలుదేరి వెళ్ళినారు. 41 రోజులపాటు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రముఖ దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేస్తూ భజనలతో కీర్తనలతో పడిపూజలు చేస్తూ పూజలు చేసి అయ్యప్ప నామస్మరణలతో మారు మ్రోగించి అయ్యప్ప భక్తులు వారి భక్తి భావాన్ని చాటుకున్నారు. 41 రోజులు దీక్ష పూర్తి చేసుకున్న భక్తులు రామప్ప దేవాలయం సన్నిధిలో ఇరుముడితో స్వాముల కుటుంబ సభ్యులతో దేవాలయాన్ని సందర్శించి స్వామియే శరణం అయ్యప్ప అంటూ శరణు ఘోషలతో రామప్ప దేవాలయం మారుమొగింది. అయ్యప్ప భక్తుల నామ స్మరణలతో దేవాలయానికి వచ్చిన భక్తులకు పర్యాటకులకు కనువిందు చేసింది. ఈ కార్యక్రమంలో స్వాములు మహేందర్, డోలి శ్రీనివా,స్ కత్తి స్వామి, పిట్టల శేఖర్, వారి కుటుంబ సభ్యులతోపాటు తదితరులు దేవాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# పస్రా పంచాయతీ ఎన్నికలలో నైతిక విజయం మాదే

### సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు గొంది రాజేష్



**గోవిందరావుపేట ప్రభాతవార్త** పస్రా గ్రామ పంచాయతీ ఎన్నికల చరిత్రలో ఇప్పటివరకు చూడని కొత్త కోణాలు ఈ ఎన్నికలలో చూడాల్సి వచ్చిందని మా ఓటమికి కారణం కూడా అదే అని మేము రెండవ స్థానంలో నిలిచినా నైతిక విజయం మాత్రం మాదేనని సీపీఎం ములుగు జిల్లా కమిటీ సభ్యుడు గొంది రాజేష్ అన్నారు. పస్రాలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని పలు అంశాలను ప్రస్తావనకు తీసుకు వచ్చారు, ముఖ్యంగా గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా గతంలో ఏ అధికార పార్టీ మంత్రి చేయని ప్రచారం ఆ ప్రచార శైలి ప్రస్తుత మంత్రి చేయడం కాస్త ఆశ్చర్యం కలిగించిందని ఆయన అన్నారు. వార్డు స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి ఓటర్లను మభ్యపెట్టిన విధానం వారి గందరగోళ అనిశ్చితికి నిదర్శనం అన్నారు. ఓట్లు దక్కించుకోవడానికి చేసే ప్రయత్నాలు, ఆ దారిలో మారుతున్న విధానాలు ప్రజాస్వామ్య పంథాకి విరుద్ధమే అయినా ప్రజలను బెదిరించడం మాత్రం కొంత విస్మయానికి గురిచేసిందని ఇది భవిష్యత్తుకు ప్రమాదకర సంకేతమని అన్నారు. ఓట్ల కోసం ఆశ చూపవచ్చు అలాగే ప్రలోభాలకూ గురిచేయవచ్చు కానీ పరోక్షంగా బెదిరించడం మాత్రం అప్రజాస్వామికమే అని ఆయన తెలిపారు సీపీఎం పార్టీ గెలుపును ముందుగానే అంచన వేసి దానిని అడ్డుకోవడానికి చేసిన ప్రతి ప్రయ్నత్న కూడా ఓటమి భయంలోనుంచే పుట్టిందని ఆయన అన్నారు. అంతిమంగా ఈ పోటీ పేదలకు, ధనికులకు పోరాటానికి, స్వార్థానికి మధ్య పోటీ అని అన్నారు. ఓట్లు వేసే రోజు రోజుకు పెరుగుతున్న క్రమంలో పోలింగ్ బూతులలో సి సి కెమెరాలు ఏర్పాటు చేయకపోవడం అలాగే గతంలో ఎప్పుడు లేని విధంగా ఓట్ల లెక్కింపు ఎన్నికల నియమావళికి విరుద్ధంగా మధ్యాహ్నం నాలుగు గంటలకు ప్రారంభించడం పలు సందేహాలకు తావిస్తున్నదని తెలిపారు. అలాగే ఓట్ల లెక్కింపు కోసం అభ్యర్థి లేదా ఏజెంట్ లలో ఒకరినే కౌంటింగ్ హాల్ లోపలికి పంపిస్తామనడం కూడా పలు సందేహాలకు ఊతమిచ్చిందని అన్నారు. అంతేకాక ఈ స్థానిక ఎన్నికలలో ఓటర్లను రాజకీయ కూలీలుగా మార్చడం డబ్బులుచ్చి ప్రచారానికి తిప్పుకోవడం లాంటి ప్రజాస్వామ్యయేతర చర్యలు పోరాటతత్వం గల యువత ప్రజా ప్రతినిధులుగా ఎన్నికవడానికి, గ్రామంలో అవినీతిరహిత అభివృద్ధి పాలన అందించడానికి అవరోధాలుగా మారుతాయని అన్నారు. అలాగే సీపీఎం అభ్యర్థి గెలుపు కాంక్షించి ఓటు వేసిన గ్రామ పెద్దలు, మహిళలు, యువకులకు మరియు అహర్నిశలు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్య క్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పొదిళ్ల చిట్టిబాబు, మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి, గ్రామ కార్యదర్శి కడారి నాగారాజు, ముమ్మడి ఉపేంద్రచారి, తీగల సమ్మిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# ప్రైవేటు ఆసుపత్రుల దోపిడీని అరికట్టాలి

### ఆరోగ్య శ్రీ పేషెంట్ల వద్ద అదనపు వసూళ్లు ఆపాలి

### ఆసుపత్రుల ఫీజలలో హేతుబద్ధీకరణ ఉండాలి

### ప్రైవేటు దోపిడీపై సీపీఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఉద్యమం



**డిసెంబర్ 15, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :** ప్రైవేటు ఆసుపత్రులలో వైద్య ఖర్చు పై నియంత్రణ కొరవడిందని, వైద్యం పేరుతో అడ్డూ అదుపూ లేకుండా దోపిడీ కొనసాగుతున్నదని సీపీఐ నాయకులు తెలిపారు. సోమవారం హనుమకొండ బాలసముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏదునూరి వెంకట్రాజం, బీకేఎంయూ జిల్లా కార్యదర్శి కర్రె లక్ష్మణ్, ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు వేల్పుల సారంగపాణి, జిల్లా కార్యవర్గ సభ్యులు కొట్టెపాక రవి, నాయకులు అలువాల రాజు, దొమ్మాటి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తర తెలంగాణలో హనుమకొండ పట్టణం వైద్యానికి ఒక హబ్ గా మారిందని,ప్రతి ఏటా ఇక్కడి ప్రజలు వెయ్యి కోట్లకు పైగా ఇక్కడ వైద్యానికి ఖర్చు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ వైద్యం సరిగా అందక పేదలు ప్రైవేటు వైద్యం కోసం లక్షలు ఖర్చు చేస్తున్నారని, ఆరోగ్య శ్రీ కింద చేస్తున్న వైద్యానికి కూడా అదనపు వసూళ్లు చేస్తున్నారని అన్నారు. ఒక్కో జబ్బుకు ఒక్కో ఆసుపత్రులో ఒక్కో రేటు వసూలు చేస్తున్నారని, ఐసీయూ బెడ్ చార్జీలలో కూడా తీవ్ర వ్యత్యాసం ఉందని అన్నారు. ప్రైవేటు ఆసుపత్రులలో దోపిడీని అరికట్టాల్సి నజిల్లా అధికార యంత్రాంగం, పోలీసు వ్యవస్థ ప్రైవేటు ఆసుపత్రల యాజమాన్యాల చేతుల్లోకి వెళ్లాయన్నారు. రోగ నిర్ధారణ కేంద్రాలైన ప్రైవేటు ల్యాబ్ లు, డయాగ్నొస్టిక్ కేంద్రాలు విచ్చలవిడిగా దోచుకుంటున్నాయని, అనుమతి లేని కేంద్రాలను తక్షణమే మూసి వేయాలని డిమాండ్ చేశారు. అనేక ఆసుపత్రులలో పార్కింగ్ సౌకర్యం, ఇతర అనుమతులు కూడా లేవని, తనిఖీలు జరగవని, ఆసుపత్రులలో రాసిన మందులు బయట దొరకవని తెలిపారు. ప్రైవేటు ఆసుపత్రులలో ఫీజుల దోపిడీని అరికట్టే వరకూ సీపీఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఆసుపత్రులలో వైద్యం ఖర్చుపై హేతుబద్ధీకరణ లేకుండా పోయిందని, ఏ రోగానికి ఎంత ఖర్చు అవుతుందో స్పష్టత లోపించిందని అన్నారు. ఇటీవల ఒక ప్రైవేటు ఆసుపత్రిలో ఠాగూర్ సినిమాలో మాదిరిగా చనిపోయిన వ్యక్తికి వైద్యం అందించి లక్షల రూపాయల డబ్బును గుంజారని, దీనిపై నిలదీసిన వారిని బెదిరింపులకు గురి చేశారని, ఇలాంటి ఘటనలు జిల్లాలో తరచుగా జరుగుతున్నా ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకోవటం లేదన్నారు. తాము ఇటీవల కాలంలో సీపీఐ ప్రతినిధి బృందంగా ప్రైవేటు ఆసుపత్రులపై సర్వే నిర్వహించామని, దానిలో విస్తుపోయే నిజాలు వెలుగులోనికి వచ్చాయన్నారు. ప్రైవేటు ఆసుపత్రులు చేస్తున్న దోపిడీపై తాము జిల్లా కలెక్టర్, ఇతర అధికారుల దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. రానున్న రోజులలో అన్ని పార్టీలు, ప్రజా సంఘాలను, సామాజిక సంఘాలను కలుపుకుని దీనిపై ఆందోళన పోరాటాలను నిర్వహిస్తామని తెలిపారు.

# నీరుకుళ్ళ సర్పంచ్ అభ్యర్థి తడక నీరజా శ్రీనివాస్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించండి

### తెలంగాణ ఉద్యమ నేత కత్తెరపల్లి దామోదర్



**డిసెంబర్ 15, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :** సోమవారం ఆత్మకూరు మండలం నీరుకుల్ల గ్రామంలో భారత రాష్ట్ర సమితి బలపరిచిన అభ్యర్థి శ్రీమతి తడక నీరజశ్రీనివాస్ బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని తెలంగాణ ఉద్యమ నేత గ్రామ ఎన్నికల ఇన్చార్జి కత్తెరపల్లి దామోదర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం గ్రామ ఓటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గ్రామానికి చేసిన అభివృద్ధి కార్యక్రమాలే తడక నీరజ శ్రీనివాస్ ను గెలిపిస్తాయని ఈ సందర్భంగా అన్నారు. ప్రచార కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు వంగేటి వేణు, ఈసంపల్లి కరుణాకర్ మండ సంజయ్ గౌడ్, కాకాణి శ్రీధర్, గుర్రపు రవికుమార్ తుప్పరి రమేష్, ఆర్వ మధుకర్, కావాటి రాజు శేఖర్, ప్రవీణ్, రామస్వామి, ఉప్పలయ్య, యువజన నాయకులు వార్డ్ మెంబర్ అభ్యర్థులు తదితరులు పాల్గొని ప్రచారం చేయడం జరిగింది.

ఏటూర్‌నాగారం వార్త

# మల్లూరువాగు ప్రాజెక్టుకు మరమ్మతులు

### సీతక్క చొరవతోనే. గుమ్మడి సోమయ్య.



**మంగపేట డిసెంబర్15, ప్రభాతవార్త.** మంగపేట మండలంలోని మల్లూరువాగు ప్రాజెక్ట్ నరసింహసాగర్ కుడి కాలువ తూము షట్టర్ లింకేజీ తెగిపోతే షట్టర్ ను తీయాలని మంత్రి సీతక్క చొరవ తీకోవడంతో మారమ్మత్తుల కోసం విశాఖపట్నం నుండి నేవీ ఆక్సిజన్ బృందంతో 28 ఫీట్ల లోతులో వెల్డింగ్ చేయుటకు సోమవారం పని ప్రారంభించడం జరిగింది. మండలంలో 70శాతం ఆయకట్టుకు ఈ నీరే పంటలకు ఉపయోగ పడుతుందని రైతులందరూ, మండల ప్రజలు కూడా సీతక్కకి సమస్య ను చెప్పుకున్న వెంటనే ఈ యొక్క పనిని మొదలు పెట్టినారు. నేవీ బృందం కూడా సక్సెస్ చేస్తామని ఇప్పుడు మాట ఇచ్చి పని చేస్తున్నారు ఇందుకుగాను మంత్రికి మండలంలోని రైతులు, ప్రజలందరూ కృతజ్ఞతలు. చెప్పుకుంటున్నారని నాయకులు గుమ్మడి సోమయ్య, చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, ఎర్రంగారి సురేష్, అయ్యోరి యానయ్య, ముత్తినేని ఆదినారాయణ, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి పరీక్షల నిర్వహణపై అవగాహన సదస్సును ఏర్పాటు

### కలెక్టర్ స్నేహ శబరీష్



ప్రభాత వార్తా సుబేదారి: సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జె.ఈ.ఈ, (మెయిన్స్) 2026లో ఎన్.టి.ఏ నేషనల్ టెస్టింగ్ ఏజన్సీ నిర్వహించనున్న జాతీయ పరీక్షల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశంలో జాతీయ ఉమ్మడి ప్రవేశ పరీక్షల సంస్కరణపై ఉన్నత స్థాయి కమిటీ సమర్పించిన నివేదికకు అనుగుణంగా, ఎన్.టి.ఏ ద్వారా పరీక్షలను పారదర్శకంగా, సజావుగా, నిష్పక్షపాతంగా మరియు సురక్షితంగా నిర్వహించడానికి రాష్ట్ర మరియు జిల్లా అధికారులతో సంస్థాగత అనుసంధానాన్ని ఏర్పాటు చేయాలని నిర్దేశించినందున, జనవరి 2026లో మొదటి సెషన్ జనవరి 21 నుండి 30 వరకు, రెండవ సెషన్ ఏప్రిల్ 2 నుండి 9 వరకు నిర్వహించే జె. ఈ. ఈ. (మెయిన్) 2026 పరీక్షల కోసం హనుమకొండ (జిల్లా)లోని 4 పరీక్షా కేంద్రాల ఆడిట్ నిర్వహణకు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి నివేదికను సమర్పించాలన్నారు. కమిటీ సభ్యులు పోలీసు శాఖ డి.సి.పి రవి, ఏసిపి నర్సింహారావు, ఎన్.టి.ఏచే నామినేట్ చేయబడిన జిల్లా నోడల్ అధికారి జవహర్ నవోదయ స్కూల్ వైస్ ప్రిన్సిపల్ శ్రీమతి కె. శ్రీమతి, జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.వి.గిరిరాజ్ గౌడ్, ఈడిఎమ్ శ్రీధర్, కలెక్టరేట్ పాలన అధికారి గౌరీశంకర్లు సమన్వయంతో జిల్లాకు సంబంధించి ఎన్.టి.ఏ అందించిన జాబితా ప్రకారం పరీక్షా కేంద్రాలను సందర్శించి సమగ్ర, భౌతిక ఆడిట్ నిర్వహించాలన్నారు. ఆడిట్ పూర్తయిన అనంతరం ఫీడ్బ్యాక్ ఫారమ్ సమర్పించాలన్నారు. జిల్లాకు సంబంధించి ఆన్లైన్లో వరంగల్ జిల్లా కేంద్రంగా పరీక్షా కేంద్రాలు హనుమకొండ జిల్లాలో ఉండటం వంటి పలు సాంకేతిక అంశాలను పరిగణలోకి తీసుకొని వాటిని నివృత్తి చేయాలన్నారు.

# పోరాటాల వేగుచుక్క సిఐటి

## యుజాతీయ మహాసభలను జయప్రదం చేయండి

**బొట్ల చక్రపాణి పిలుపుడిసెంబర్ 15, ప్రభాతవార్త,**

హన్మకొండ టౌన్ :దేశంలో కార్మికుల హక్కుల కోసం పోరాడే వేగుచుక్క సిఐటియు అని డిసెంబర్ 31 నుండి 2026 జనవరి 4వ తేదీ వరకు సిఐటియు అఖిలభారత మహాసభలు విశాఖపట్నంలో జరుగుతున్నాయని, వాటిని జయప్రదం చేయాలని హనుమకొండ జిల్లా కోశాధికారి బొట్ల చక్రపాణి పిలుపునిచ్చారు. సోమవారం మహాసభల జయప్రదం సూచికగా పరకాలలో సిఐటియు జెండాను దుప్పటి రాజయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ..... కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల పైన పోరాటాల వేగుచుక్క సిఐటియు అని ఆయన అన్నారు. మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ వల్ల కార్మికులను యజమానులకు కట్టు బానిసలు లాగా మార్చే విధంగా మారుస్తున్నారని ఆయన అన్నారు. భారత రాజ్యాంగాన్ని మౌలిక



సూత్రాలైన లౌకిక సామ్యవాద తొలగించి కుల మత వైశ్యామ్యాలు సృష్టించి ప్రజల మధ్య చిలుక తీసుకొస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఈ విధానాల పైన ఈ మహాసభలో చర్చించి కార్మిక హక్కుల సాధనకు భవిష్యత్ కార్యాచరణ రూపొందించబోతున్నట్లు చక్రపాణి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హమాలిఫ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బొచ్చు ఆదామ్, ఇటికాల రమేష్, భద్రయ్య, సాంబయ్య, వెంకట్, సామేలు, మొగిలి, వేణు భయ్యా, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు సిఐటియు అఖిల భారత మహాసభలు.



**ి సెంబర్ 15, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

: సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) 18వ అఖిలభారత మహాసభలు డిసెంబర్ 31వ తేదీ నుండి 2026 జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరుగుతున్నాయి. మూడు సంవత్సరాలకి ఒకసారి జరిగే మహాసభల్లో పాలకవర్గాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై చర్చించి భవిష్యత్తు కార్యచరణ రూపొందిస్తున్నారు.. దీనిని పురస్కరించుకొని సిఐటియు జాతీయ కమిటీ పిలుపుమేరకు దేశవ్యాప్తంగా డిసెంబర్ 15న ఈరోజు వాడవాడలా, ఇంటింటా, యూనియన్ లో సిఐటియు జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా చేపట్టడం జరిగినది. అందులో భాగంగా ఎన్పీడీసీఎల్ కంపెనీ ఆఫీస్ స్టోర్స్ నందు సిఐటియు ఆధ్వర్యంలో జెండాను సిఐటియు హనుమకొండ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి అప్పాజీ వాణి అధ్యక్షతన వహించరూ . అనంతరం కార్మికులను ఉద్దేశించి రాగుల రమేష్ మాట్లాడుతూ సిఐటియు అఖిలభారత 18 మహాసభలు విశాఖపట్నంలో డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు కొనసాగుతాయని ఈ మహాసభ ప్రధాన ఉద్దేశం కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ కార్మికులకు తీవ్రమైన అన్యాయం జరిగే విధంగా నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చి, కార్మికులు చేసే పని గంటలను 8 గంటల నుండి 12 గంటలకు పెంచి కార్మికుల కష్టార్జితాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే విధంగా తీసుకొచ్చారని, లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా యావత్ కార్మికులు కానీ ఇతర కార్మిక యూనియన్ అన్ని ఐక్యంగా కూడగట్టి భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాట కార్యక్రమాలని రూపొందించేందుకు సాగుతున్న దేశంలో కార్మికులందరికీ సిఐటియు అండగా ఉండి ఉద్యమిస్తుందని కేంద్ర ప్రభుత్వం ఈ లేబర్ కోడులను అమలు చేయడానికి మానుకొని పాత చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ...ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కత్తెర్ల నాగేశ్వరరావు, కాసబోయిన విజయరాజ్, గోషిక రాజు, డి కుమార్, ఎల్ గణేష్, జి రమేష్, వి నరేష్, ఎన్ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# పసునూరి.మనోహర్ ఆధ్వర్యంలో 25 కిలోల బియ్యము అందజేత

**కాజీపేట్ డిసెంబర్15(ప్రభాతవార్త)**



కాంగ్రెస్ పార్టీ 47వ డివిజన్ మహిళా నాయకురాలు మెట్టు ఎలిశమ్మ,వారి సునీత మరణించి 5రోజులు కావస్తున్న సందర్భంగా వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరఫున 25 కిలోల బియ్యము సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసునూరి మనోహర్ ఆధ్వర్యంలో అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాజీపేట మండల పెయింటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు,గబ్బెట. ఎల్లేష్ 47వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు,కొమురవెల్లి.శ్రీనివాస్,బాదావత్.రాము,కేశబోయిన.రమేష్ కుమార్,ఎర్ర.శ్రీనివాసరావు, దాసరి.ఐ లయ్య,రామగి రి.శ్రీనివాస్,నందిఏక.శంకర్,పోలిశెట్టి.జార్జి,పొలిమేర.గోపి,తదితరులు హాజరై మెట్టు.ఎలిశమ్మ కుటుంబాన్ని ఓదార్చి వారికి ధైర్యం చెప్పారు.

# ఆర్టీసీ డ్రైవర్ పై దాడి చేసిన ఆటో డ్రైవర్ పై చర్యలు తీసుకోవాలి

**డిసెంబర్ 15, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :డిసెంబర్**



14 వ తారీకు ఆదివారం రోజున మహబూబాబాద్ బస్ స్టేషన్ లో భూక్య సుధాకర్ అనే డ్రైవర్ ఇల్లందు ప్లాట్ ఫామ్ పై బస్సు నిలిపి టైర్లలో గాలి చెక్ చేయుచుండగా ఫారుక్ అనే ఆటో డ్రైవర్ సుధాకర్ కు ఆటో తగిలించగా ఇదేమిటని ప్రశ్నించిన ందుకు, నన్నే ప్రశ్నిస్తావా ? అని ఆటో డ్రైవర్ బస్సు డ్రైవర్ పై నా నా దుర్భాషలాడుతూ దాడి చేసినాడు. దీనివలన డ్రైవరు చెవి నుండి రక్తస్రావం జరిగి, చెవి కర్ణభేరి పూర్తిగా దెబ్బతిని ఉన్నట్లుగా డాక్టర్ రిపోర్ట్ లో వచ్చింది. అతనిని హైదరాబాదులోని ఆర్టీసీ తార్నాక ఆస్పత్రిలో ట్రీట్మెంట్ కొరకు అడ్మిట్ చేయించడం జరిగింది. కావున ఈ దాడిని తీవ్రమైన విషయంగా మేము పరిగణిస్తున్నాం. ఈ దాడిని ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రీజినల్ అధ్యక్ష కార్యదర్శులు గా గూడెల్లి దేవేందర్, మరియు కొత్త నాగయ్య తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు. ఆటో డ్రైవర్ మహమ్మద్ ఫరూక్ పై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా డిపో మేనేజర్ ని మరియు పోలీస్ అధికారులను కోరుతున్నాము అని అన్నారు. మహబూబాబాద్ బస్ స్టేషన్ నుండి ఇన్ గేట్, అవుట్ గేట్ ద్వారా ప్రైవేట్ వాహనాల రాకపోకలు యదేచ్ఛగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా గేదెలు, బైకులు, ట్రాక్టర్లు, కార్లు, మరియు ఆటోలు రాకపోకల వలన ఆర్టీసీ సిబ్బంది భయంతో తమ విధులు నిర్వహిస్తున్నారు. గతంలో కూడా ఆర్టీసీ సిబ్బందిపై ఆటో డ్రైవర్లు దాడి చేయడం జరిగింది. కావున తక్షణమే ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ ఇద్దరు సెక్యూరిటీ గాడ్స్ నియమించి రెండు గేట్ల వద్ద సరైన కాపలా ఉంచినట్లయితే వాహన రాకపోకలు నియంత్రించవచ్చు అని అన్నారు. కావున ఆర్టీసీ సిబ్బంది రక్షణ కొరకు మరియు తమ డ్యూటీలను సాఫీగా కొనసాగించుటకై వెంటనే చర్యలు తీసుకోవాల్సిందిగా మనవి చేయుచున్నాము అని అన్నారు. అంతేకాకుండా ఈ కేసు విషయమై పోలీస్ వారితో నిందితుడిపై సరైన చట్టపరమైన చర్యలు తీసుకునుటకు చొరవ తీసుకొని మాకు న్యాయం చేయాలని మేము కోరుచున్నాము అని ఆర్టీసీ రీజనల్ మేనేజర్ ను, పోలీస్ సిబ్బందిని ఒక ప్రకటనలో ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రీజినల్ అధ్యక్ష కార్యదర్శులు గూడెల్లి దేవేందర్, కొత్త నాగయ్యలు ఒక ప్రకటనలో కోరారు.




# వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి నివాళి అర్పించిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి

ప్రభాతవార్త సుబేదారి



:భారతదేశపు ఉక్కు మనిషిగా పేరుగాంచిన సర్దార్ వల్లబాయ్ పటేల్ గారి వర్ధంతి సందర్భంగా సోమవారం రోజు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ భవన్ లో వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి .ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ స్వాతంత్రం అనంతరం దేశం చీలిపోయే పరిస్థితుల్లో,562 సంస్థానాలను ఒకే భారతదేశంగా ఏకం చేసిన మహానేత సర్దార్ పటేల్.దేశ సమగ్రత, ఐక్యత కోసం ఆయన చూపిన దృఢ సంకల్పం ఈ రోజుకీ మనకు మార్గదర్శకం.దేశం ముందు – వ్యక్తి తర్వాత అనే సిద్ధాంతంతో జాతి నిర్మాణానికి తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప నాయకుడు ఆయన.నిర్ణయాలలో దృఢత్వం, పాలనలో క్రమశిక్షణ, దేశంపై అపారమైన ప్రేమ –ఇవి సర్దార్ పటేల్ గారి వ్యక్తిత్వానికి చిరస్థాయిగా నిలిచిన లక్షణాలు.పార్టీలకు, ప్రాంతాలకు, మతాలకు అతీతంగా దేశం ముందుకు సాగాలంటే అందరం కలసి నడవాలి.ఈ సందర్భంగా ఆయన ఆశయాలను స్మరించుకుంటూ,ప్రజా సేవ, దేశ నిర్మాణం, ఐక్యత కోసంమన వంతు బాధ్యతను నిజాయితీగా నిర్వర్తించాలని పిలుపునిస్తున్నాను.సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి జయంతి సందర్భంగా ఆ మహానేతకు ఘన నివాళులు అర్పిస్తున్నాని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నిజు శ్రీనివాస్ రావు,పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న,కార్పొరేటర్ జక్కుల రవీందర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ ,బ్లాక్ అధ్యక్షులు సంపత్,రాజు మరియు ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# శ్రీ ముఖ్యనాథ స్వామి దర్శనం

**ధర్మసాగర్ డిసెంబర్ 16 ( ప్రభాతవార్త):**



ముప్పారం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నూతనంగా గెలుపొందిన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యుల బృందం శ్రీ ముఖ్యనాథ స్వామి దేవస్థానాన్ని సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించి గ్రామాభివృద్ధి ప్రజాసంక్షేమం శాంతి సౌభాగ్యాల కోసం దేవుని ఆశీస్సులు కోరారు. ఎన్నికల విజయానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఈ దర్శన కార్యక్రమాన్ని చేపట్టినట్లు ప్రజాప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముప్పారం గ్రామ సర్పంచ్ గుంటిపల్లి రేణుక వెంకట్ ఉప సర్పంచ్ తాళ్ళపల్లి కుమారస్వామి వార్డ్ మెంబర్లు గడ్డం గణేష్ వెల్దండి శ్వేత ముంజ కృష్ణవేణి గోకల ప్రణీత నరేడ్ల రాజేష్ వేములకొండ యాదగిరి మారబోయిన జయ ఏతిరాజుల శోభ రాణీ చిట్యాల సునిత కందుకూరి విజయ్ చందర్ కర్నె రాధ పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీ ముఖ్యనాథస్వామి దేవస్థానం పునఃనిర్మాణ వ్యవస్థాపక ఛైర్మన్ శివసాని ప్రవీణ్ రవీంద్ర కమిటీ సభ్యులు వారిని ఆలయ అతిథి మర్యాదలతో ఆహ్వానించి సత్కరించారు. ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తాం అని గ్రామ సర్పంచ్ పాలక వర్గ సభ్యులు హామీ ఇవ్వడం జరిగింది. అదే విధంగా ఆలయ కమిటీ గౌరవ సలహాదారులు గుంటిపల్లి వెంకట్ తన సాయశక్తుల మేరకు ఆలయ అభివృద్ధి కోసం పాటుపడతాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అద్యక్షుడు కొన్నె రవీందర్ రెడ్డి ఉపాధ్యక్షులు మూడెం రవి ఎర్ర చేరాలు ప్రధాన కార్యదర్శి గుంటిపల్లి సంపత్ కుమార్ ప్రధాన సలహాదారులు సులుగూరి కృష్ణంరాజు మారబోయిన యాదగిరి కోరుకోపుల అనిల్ పేరం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# నాన్ లేఅవుట్ ప్లాట్ల విక్రయాలను అరికట్టాలి

**ప్రభుత్వ ఖజానకు గండి కొడుతున్న భూ ఖాబ్జాదారులు**

**టిడిపి మాజీ రాష్ట్ర కార్యదర్శి చిలువేరు రవీందర్**

వరంగల్ సిటీ డిసెంబర్ 15 ప్రభాతవార్త



గ్రేటర్ వరంగల్ మహానగరంలో కుడా అనుమతులు లేకుండా విచ్చలవిడిగా అనధికారికంగా ప్లాట్లు చేసి విక్రయిస్తున్న భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని టిడిపి మాజీ రాష్ట్ర కార్యదర్శి చిలువేరు రవీందర్ డిమాండ్ చేశారు. సోమవారం టీడీపీ నేతలతో కలిసి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చిలువేరు రవిందర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండి కొడుతున్న రియల్టర్లు ఏమి పట్టనట్టుగా విక్రయాలు చేసి సాధారణ ప్రజలను మోసం చేస్తున్నారని, రియల్టర్లకు వత్తాసు పలుకుతున్న ప్రభుత్వ అధికారులను బాధ్యులను చేయాలనీ డిమాండ్ చేశారు. పార్కులకు కేటాయించిన స్థలాలు కార్పొరేషన్ దృష్టి పెట్టకపోవడంతో పార్కు స్థలాలు అన్యాక్రాంతానికి అవుతున్నాయని అన్నారు. తాజాగా అండర్ రైల్వే గేట్ ప్రాంతంలోని సిరంగి రాజారాం తోట ప్రాంతంలో సుమారు 70 సంవత్సరాల క్రితం నుండి ఉన్న సీతారామాంజనేయ మిల్లును కొంతమంది బడా వ్యాపారస్తులు అనధికారికంగా ప్లాట్లు చేసి అమ్ముతున్నారని తెలిపారు. నగరంలో నలు దిక్కుల ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ప్రచారం చేస్తున్నా కుడా కార్పొరేషన్ అధికారులు చోద్యం చూస్తున్నారని అన్నారు. కూడా మాస్టర్ ప్లాన్ ప్రకారం రోడ్డు 60 ఫీట్లు ఉండాలని అలా లేనప్పుడు కొనుగోలు దారులు ఇబ్బందులు పడుతారని హెచ్చరించారు. దీనిపై జిల్లా కలెక్టర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, సబ్ రిజిస్టర్ విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి చిలువేరు రవీందర్, సిరంగి రాజారాం తోట అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పరదేశి రాజేష్ కార్యదర్శి రవీందర్ అడెపు జగన్ తదితరులు పాల్గొన్నారు

## కార్మిక భవనం కోసం పోరాడుదాం

**ప్రజలు అజంజాహి కార్మిక భవన్ చేరుకోవాలి**

**ప్రజా సంఘాల నాయకులు**

వరంగల్ సిటి డిసెంబర్15 ప్రభాతవార్త



అజంజాహి కార్మిక భవనం నిర్మాణం కోసం పోరాటం చేసి కార్మిక కుటుంబాలకు అండగా నిలబడాలని ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్ పిలుపునిచ్చారు. వరంగల్ జిల్లా ప్రజలకు తలమానికంగా పేరు పొందిన అజంజాహి మిల్లులో పదివేల మంది కార్మికులకు జీవనోపాధి పొందేవారు.కార్మికుల కష్టం తో నిర్మించిన కార్మిక భవనంపై కన్నేసిన కాసం ఓం నమశ్శివాయ,నరేష్ రెడ్డి లు తప్పుడు పత్రాలు సృష్టించి కబ్జా చేశారు.కార్మిక భవనం కూల్చివేసి ఒక సంవత్సర కాలమైన, నిర్మాణం పై ఏలాంటి స్పందన లేదు.కార్మిక భవన్ కూలగొట్టిన స్థలములోనే నూతన భవనం నిర్మించాలని మంగళవారం ఉదయం 10 గంటలకు నిరసన చేపట్టాలని ప్రజా సంఘాలు నిర్ణయం తీసుకున్నారు.నిరసన లో అన్ని రాజకీయ పార్టీలు, వామపక్ష పార్టీలు,ప్రజా సంఘాలు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనాలని వారు కోరారు.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టి. రాజేశ్వరరావు,చెరువుల పరిరక్షణ సమితి అధ్యక్షులు పెరుమాండ్ల లక్ష్మణ్,ఆకేన వెంకటేశ్వర్లు, కాశీబుగ్గ జేఏసీ కన్వీనర్ డాక్టర్ కొణతం కృష్ణ,సముద్రాల పరమేశ్వర్,గుత్తికొండ రవి, కోమాకుల నాగరాజు,బైరి మురళీకృష్ణ రాఘవాచారి, రాకేష్,కోట సతీష్,దోమల భాస్కర్ ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అనుదీప్ ఆర్గనైజేషన్‌తో ఆర్ట్స్ అండ్ సెన్స్ కళాశాల ఎంఓయు

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 15 ప్రభాతవార్త :

యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ట్రెనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో కోల్‌కత్తా కేంద్రంగా పనిచేస్తున్న అనుదీప్ ఆర్గనైజేషన్‌తో ఒక సంవత్సర కాలానికి ఎంఓయు కుదుర్చుకున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు. అనుదీప్ ఆర్గనైజేషన్ కు ఐబీఎం, మైక్రోసాఫ్ట్, టెక్ మహీంద్రా తదితర ప్రముఖ కంపెనీలతో డైరెక్ట్ టైయప్ ఉండటంతో ఈ ఎంఓయు ద్వారా ఆర్ట్స్ కాలేజీలో చదువుతున్న ప్రతి విద్యార్థికి ఆయా కంపెనీల నుంచి నాణ్యమైన ట్రెనింగ్ పొందడమే కాకుండా నేరుగా రిక్రూట్‌మెంట్ అవకాశాలు లభిస్తాయని ఆమె పేర్కొన్నారు. విద్యార్థుల ఉపాధి అవకాశాలను పెంచడమే లక్ష్యంగా ఈ ఒప్పందం కుదుర్చుకున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అనుదీప్ ఆర్గనైజేషన్ నుంచి మేనేజర్ అండ్ ట్రైనర్, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి మిస్ శ్వేత, ఆర్ట్స్ కళాశాల ట్రెనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఎల్. జితేందర్, వైస్ ప్రిన్సిపల్ రెహమాన్, సభ్యులు డాక్టర్ ఆలేటి సరిత పాల్గొన్నారు.

## గీసుగొండ మండలంలోని గెలుపొందిన గ్రామ సర్పంచులు.వీరే

గీసుగొండ ప్రభాతవార్త.

మండలంలో 21 గ్రామపంచాయతీలు ఉండగా అందులో రెండు గ్రామపంచాయతీలు ఏకగ్రీవంగా సర్పంచులు ఎన్నుకున్నారు .అవి విశ్వనాధపురం ,చంద్రయ్య పల్లె . మిగతా19 గ్రామ పంచాయతీలకు డిసెంబర్ 14 ఆదివారం రోజున ఎన్నికలు జరిగాయి .ఈ ఎన్నికలలో పైవారు గెలుపొందా రు.ఈ గెలుపొందిన సర్పంచి అభ్యర్థులు మూడవ విడత ఎన్నికలు డిసెంబర్ 17న జరిగిన తర్వాత 20న ప్రమాణ స్వీకారం చేయమన్నారు. గీసుగొండ మండలంలో పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ఎలాంటి అలజడులు లేకుండా ఓటర్లకు ఎలాంటి సమస్యలు లేకుండా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి నారు . అదేగాక మండలంలో రెండు గ్రీన్ మోడలింగ్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి ఓటర్లను ఆకర్షించి అధిక శాతం ఓటింగ్ అయ్యే విధంగా మండల అధికారులు ఏర్పాటు చేశారు.

## ఈనెల 27, 28న ఫార్మసి విభాగంలో స్వర్ణోత్సవ సంబరాలు

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 15 ప్రభాతవార్త :



ఈనెల 27-28తేదీల్లో కాకతీయ విశ్వవిద్యాలయ ఫార్మసీ విభాగ స్వర్ణోత్సవ సంబరాల ముగింపు కార్యక్రమాల సందర్భంగా నిర్వహించనున్న రెండు రోజుల సమావేశానికి సంబంధించి సన్నాహక సమావేశాన్ని విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి సమక్షంలో సోమవారం నిర్వహించారు. ఈ రెండు రోజుల సమావేశం బాలసముద్రంలోని కాళోజి కళాక్షేత్రంలో జరగనుంది. ఈ సమావేశంలో మొదటి రోజు ముఖ్య అతిథిగా హైదరాబాద్‌కు చెందిన ఆరోబిందో ఫార్మా డైరెక్టర్ ఎం.మదనమోహన్ రెడ్డి, గౌరవ అతిథిగా అమెరికా సంయుక్త రాష్ట్రాల టెక్సాస్ ఏ అండ్ ఎం యూనివర్సిటీ డీన్ డాక్టర్ మన్సూర్ ఖాన్ పాల్గొననున్నారు. ఈ కార్యక్రమానికి చీఫ్ ప్యాట్రన్‌గా, వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి వహించనుండగా, ప్యాట్రన్‌గా, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం వ్యవహరించనున్నారు. నిర్వహణ కమిటీ గౌరవ చైర్మన్‌గా విశ్రాంత ఆచార్య వి.మల్లారెడ్డి, చైర్మన్ గా ఆచార్య వి.కిషన్, కన్వీనర్‌గా పూర్వ విద్యార్థి డాక్టర్ సాంబారెడ్డి, అధ్యక్షురాలిగా ఆచార్య జే. కృష్ణవేణి, కన్వీనర్ (2)గా ఆచార్య గాదె సమ్మయ్య వ్యవహరిస్తారు. ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఆచార్య ఎన్. ప్రసాద్, ఉపాధ్యక్షులుగా డాక్టర్ ఎ.రామకృష్ణ, ఆచార్య వై.నరసింహా రెడ్డి, టి.రాజేశ్వర్, జాయింట్ సెక్రటరీలుగా డాక్టర్ వి.స్వరూపారాణి, డాక్టర్ షాయెదా, ట్రెజరర్ గా డాక్టర్ బి. నాగరాజు ఉంటారు. ఈ సందర్భంగా సోమవారం నిర్వహించిన సన్నాహక సమావేశంలో రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రంతో పాటు విశ్రాంత ఆచార్యులు ఆచార్య జి. అచ్చయ్య, ఆచార్య సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ వార్త

## కుష్టి వ్యాధి నివారణకు ఇంటింటికి సర్వే చేయాలి

**అవగాహన కార్యక్రమాలతో నివారణ సాధ్యం**

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.బి సాంబశివరావు**

వరంగల్ సిటీ డిసెంబర్ 15 ప్రభాతవార్త



కుష్టి వ్యాధి నివారణకు ఇంటింటికి సర్వే చేసి అవగాహన కల్పించాలని అప్పుడే కుష్టి వ్యాధిని పూర్తి స్థాయిలో నాశనం చేయొచ్చని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.బి సాంబశివరావు సూచించారు. సోమవారం ప్రోగ్రాం అధికారి డాక్టర్ మోహన్ సింగ్ శిక్షణ నిర్వహణ అనంతరం సర్వే కి సంబంధించిన మెటీరియల్స్ డిస్ట్రిబ్యూషన్ చేశారు. ఈ సందర్భంగా డా. సాంబశివరావు మాట్లాడుతూ ప్రతి ఇంటిలో సర్వే నిర్వహించి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి వారికి తగిన పరీక్షలు చికిత్సలు అందించాలని సూచించారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి శిక్షణ పొంది ఉన్న వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి సహకరించాలని కోరారు. ప్రతి ఇంటికి వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆరోగ్య పర్యవేక్షకులు, ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు గృహ సందర్శిస్తారని అన్నారు. ఎవరికైనా ఎలాంటి అనుమానిత మచ్చలు ఉన్న వాటిని పరీక్షి ంచి వెంటనే వైద్యాధికారి ద్వారా పరీక్షలు నిర్ధారణ చేసి నివారణ కొరకు మందులు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం 18 డిసెంబర్ 2025 నుండి 31 డిసెంబర్ 2025 వరకు నిర్వహిస్తున్నారని తెలిపారు. కుష్టి వ్యాధి సాధారణంగా అన్ని వ్యాధులు లెక్కనే వచ్చే వ్యాధి దీనిని ఎవరు కూడా నిరక్ష్యం చేయకుండా తగిన చికిత్సలు తీసుకుంటే నయమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రకాష్, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, డీపీఎంఓలు అనుపమ, వెంకన్న, జయరాజ్, నోడల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఫ్యాకల్టీ క్లబ్ నూతన కమిటీ

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 15 ప్రభాతవార్త :

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైనన్స్ కళాశాలలో ఫ్యాకల్టీ క్లబ్ నూతన కమిటీ ఎన్నికలు సోమవారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో చైర్మన్‌గా డాక్టర్ కర్ణాకర్ రావు ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్‌లుగా డాక్టర్ బిక్షపతి, డాక్టర్ ఫిరోజ్ బాషా, డాక్టర్ ఎల్. జితేందర్, డాక్టర్ సుచరిత పాల్, డాక్టర్ విజయ్ కుమార్ ఎంపికయ్యారు.కన్వీనర్‌లుగా డాక్టర్ మాదాసి కనకయ్య, డాక్టర్ చందూలాల్, డాక్టర్ సత్యజూలా, డాక్టర్ శ్రీలత, డాక్టర్ ఏ. సతీష్, డాక్టర్ టి. నాగయ్య ఎన్నికయ్యారు. కోకన్వీనర్‌లుగా డాక్టర్ సునీత, డాక్టర్ మోనిక, డాక్టర్ మయూరి, డాక్టర్ ఏ. రాజ్ కుమార్ ఎంపికయ్యారు. ట్రెజరర్‌లుగా డాక్టర్ సతీష్, డాక్టర్ సురేష్ బాధ్యతలు స్వీకరించారు.ఈసీ సభ్యులుగా డాక్టర్ బి. రాజశేఖర్, డాక్టర్ పుల్లా రమేష్, డాక్టర్ సుధీర్ కుమార్, డాక్టర్ అంజన్ రావు, డాక్టర్ ఆదిరెడ్డి, డాక్టర్ టి. శేషు, డాక్టర్ మాధ శ్రీనివాస్, డాక్టర్ సంజీవ్, డాక్టర్ కే. రాజేందర్, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ బండి శ్రీనివాస్, డాక్టర్ రాజా కళ్యాణి, డాక్టర్ కోమటి లక్ష్మీనారాయణ, డాక్టర్ ఓ. మాధవి, డాక్టర్ బిక్కి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. మీడియా ఇన్‌చార్జిగా వేదాంతం హరికుమార్‌ను నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఫ్యాకల్టీ క్లబ్ చైర్మన్ డాక్టర్ కర్ణాకర్ రావు మాట్లాడుతూ కళాశాలలోని అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి తనవంతు పూర్తి కృషి చేస్తానని, అధ్యాపకుల సంక్షేమం కోసం క్లబ్‌ను మరింత చురుకుగా పనిచేసేలా తీసుకెళ్తానని తెలిపారు.

# రాయతీలు పొందాలంటే ఫార్మర్ ఐడీ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**జనగామ టౌన్, డిసెంబరు 15 ప్రభాతవార్త :**

జిల్లాలో అమలవుతున్న ప్రధానమంత్రి ధన ధాన్య యోజన పథకంద్వారా వ్యవసాయ పశుసంవర్ధక, పట్టు పరిశ్రమ, ఉద్యాన, మత్స్యశాఖ ఇతర వ్యవసాయ అనుబంధ సంస్థలకు సంబంధించిన అన్ని ప్రభుత్వ పథకాలద్వారా లభించే రాయితీలను పొందడానికి ఫార్మర్ ఐడి రిజిస్ట్రేషన్ తప్పనిసరని, జిల్లాలోని అందరూ రైతులు తప్పనిసరిగా వారి పరిధిలోగల వ్యవసాయ విస్తరణ అధికారి ద్వారా కాని, దగ్గర్లోని మీసేవ కేంద్రాలలో కానీ సంప్రదించగలరని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అగ్రిస్టాక్ తెలంగాణ ఫార్మర్



రిజిస్ట్రేషన్ ద్వారా కేంద్ర-రాష్ట్ర వ్యవసాయ పథకాల లబ్ధి సులభంగా పొందవచ్చని, పీఎం-కిసాన్ సహాయానికి ఫార్మర్ ఐడీ తప్పనిసరన్నారు. రైతు వివరాలు ఖచ్చితంగా నమోదు అయి పారదర్శకత పెరుగుతుందని, బీమా, సబ్సిడీలు, రుణాలు ప్రభుత్వ పథకాలు త్వరగా అందుతాయన్నారు. ఒకే ఐడీతో లబ్ధి నేరుగా బ్యాంకు ఖాతాలోకి వస్తుందని, భవిష్యత్ పథకాల ప్రయోజనాలు సులభమన్నారు. స్పష్టమైన గుర్తింపుతో మోసాలు తగ్గుతాయన్నారు. ఆధార్‌కార్డు నంబర్, భూమి పాస్‌బుక్ వివరాలు, ఆధార్‌కు లింక్‌అయి ఉన్న మొబైల్ నంబర్ తప్పనిసరిగా రైతు రిజిస్ట్రేషన్ (ఫార్మర్ ఐ.డి)కు అవసరమైన పత్రాలు అవసరమన్నారు. ఇప్పుడు మీదగ్గరలోని మీసేవ కేంద్రాల్లో కేవలం రూ.15/ మాత్రమే (అన్ని పన్నులు కలుపుకుని) చెల్లించి నమోదు చేసుకునే అవకాశం కల్పించినట్లు అలాగే రైతు వేదికలోని వ్యవసాయ విస్తరణాధికారి(ఏఈఓ) ద్వారా ఉచితంగా రైతు రిజిస్ట్రేషన్ (ఫార్మర్ ఐ.డి) నమోదు చేసుకోవచ్చన్నారు.

## నూతన సర్పంచ్‌కి సన్మానం

**తరిగొప్పుల, డిసెంబరు 15 ప్రభాతవార్త :**



తరిగొప్పుల మండల పరిధి జాలుబాయ్ తండా నూతన సర్పంచ్‌గా ఎన్నుకోబడిన సభవత్ అల్పతి నాయక్ దంపతులను స్థానిక ప్రభుత్వ పాఠశాల సిబ్బంది మర్యాద పూర్వకంగా సోమవారం కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో సర్పంచ్‌గా గెలిపించిన గ్రామ ప్రజలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ గ్రామ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సభవత్ రవి, వార్డ్ మెంబర్ రాందాస్, జిపి సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## బచ్చన్నపేట మండలంలోని గ్రామాల సర్పంచ్‌లు

**బచ్చన్నపేట, డిసెంబరు 15 ప్రభాతవార్త :**




బచ్చన్న పేట మండలంలోని 26 గ్రామపంచాయతీలకు గాను రెండవ విడత ఎన్నికల అధికారులు ఆదివారం నిర్వహించిన ఎన్నికల్లో విజేతలైన సర్పంచ్ లవివరాలు ఈవిధంగా ఉన్నాయి. రామచంద్రపురం - బి.వినోద రెడ్డి, పోచన్న పేట- ఎండి. ఫిరోజ్, బచ్చన్నపేట - అల్వాల నర్సింగరావు, గంగాపూర్ -జిల్లెల భాస్కర్ రెడ్డి, పడమటికేశ్వాపూర్ -ఎర్రోల విజయ, ఇటికాలపల్లి - జేరిపోతుల రాజు, తమ్మడపల్లి -బేజాడి సిద్దులు, కేసిరెడ్డిపల్లి - ఆరె రవికుమార్, కొన్నె-కోడూరు స్వర్ణలత, వీఎస్ఆర్ నగర్ -గొడుగు రేణుక, నక్కవానిగూడెం -పోతుల వెంకటేశ్, బోనకొల్లూరు - చిక్కుడు కల్పన, దబ్బగుంటపల్లి - కొంతం చంద్రకళ, సాల్వాపూర్- మిద్దెల శ్రీధర్‌గౌడ్, బండనాగారం - ఇజ్జగిరి రాములు, నారాయణపురం- పరిదె స్వప్న, చిన్నరామన్‌చర్ల -ఎండి.అజాం,కట్కూరు - బల్లరవికుమార్, లక్ష్మాపూర్ -నూకల కల్పన, బసిరెడ్డిపల్లి -నల్లసిద్దినర్సమ్మ, మన్‌సాన్‌పల్లి - గీస సందీప్, లింగంపల్లి - మద్దికుంట రాధ, నాగిరెడ్డిపల్లి - బంగారు రవికుమార్, ఆలీంపూర్ - పాకాల నాగలక్ష్మీ, కొడ్వటూరు - నీల కవిత, గోపాల్‌నగర్ - పేరబోయిన కళ్యాణి సర్పంచ్‌లుగా ఎన్నికయ్యారు.

## కొమ్మూరిని కలిసిన నూతన సర్పంచ్‌లు

**తరిగొప్పుల, డిసెంబరు 15 ప్రభాతవార్త :**



తరిగొప్పుల మండలంలోని కాంగ్రెస్ పార్టీ నుండి బరిలో నిలిచి గెలిచిన నూతన సర్పంచులు జిల్లా నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డిని మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి ఆధ్వర్యంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈసందర్భంగా కలిసిన వారిలో తరిగొప్పుల సర్పంచ్ అర్జుల జ్యోతి మధుసూదన్ రెడ్డి, పోతారం- సుంకు అంజయ్య, అబ్దుల్ నాగారం- కావటి సుధాకర్, మాన్సింగ్ తండ- కత్తుల కొమురయ్య, నర్సాపూర్- కొంద్ర తార, జాలుబాయ్ తండా - సభవత్ అల్పతి నాయక్, మరియపురం - ఎరువ సుజాత ఉన్నారు. ఈ సందర్భంగా కొమ్మూరి నూతన సర్పంచులకు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో గ్రామాలను పట్టుకొమ్మలుగా తీర్చిదిద్దాడానికి ప్రజా సంక్షేమానికి తన వంతు సహకారం కూడా ఉటుందని తెలిపారు. కార్యక్రమంలో చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అర్జుల పోచి రెడ్డి, ఇంద్రారెడ్డి, శివకుమార్, మంద చంద్రయ్య,పులి బాలయ్య,సిరిగిరి దాసు, గ్రామాల వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కడియంను కలిసిన కన్నాయపల్లి గ్రామసర్పంచ్, వార్డుసభ్యులు

**రఘునాథపల్లి, డిసెంబరు 15 ప్రభాతవార్త :**

ఇటీవల గ్రామపంచాయితీ ఎన్నికల్లో కన్నాయపల్లి గ్రామ సర్పంచ్‌గా గెలుపొందిన లోనే అంజమ్మ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని జిల్లా యువజన నాయకులు లోనె శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి ఆశీస్సులు తీసుకున్నారు. ఈసందర్భంగా నూతన సర్పంచ్, వార్డు సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. గ్రామం అభివృద్ధికి తమ సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# జనగామ వార్త

## పారదర్శకతతో విధులు నిర్వహించాలి

**- పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ పరిశీలన**

**- అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**



దేవరుప్పుల మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ సోమవారం పరిశీలించారు. ఈసందర్భంగాపోస్టల్ బ్యాలెట్ జారీ స్వీకరణ ప్రక్రియ, ధృవీకరణ విధానం, బ్యాలెట్ బాక్సుల భద్రత, రికార్డు నిర్వహణ, సీసీటీవీ పర్యవేక్షణ, సిబ్బంది సమన్వయం వంటి కీలక అంశాలను అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ సమగ్రంగా సమీక్షించారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పూర్తిగా ఎన్నికల నియమావళి ప్రకారం, పారదర్శకంగా ఎలాంటి అంతరాయం లేకుండా నిర్వహించాల్సిందిగా సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ఎన్నికలలో అత్యంత కీలకమైన భాగమని, ప్రతిదశలో నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ, పారదర్శకతతో విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఎంఎస్ఓ, ఎంపీడీవో దేవరుప్పుల, తహసీల్దార్, ఎంపీఓ, లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## పెంబర్తి గ్రామ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుని బహిష్కరణ

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జనగామ మండలం పెంబర్తి గ్రామ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు బంద్రు సిద్దులును పార్టీనుంచి బహిష్కరిస్తున్నట్లు జనగామ మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి తెలిపారు. సోమవారం నిర్వహించిన సమావేశంలో లింగాల నర్సిరెడ్డి మాట్లాడుతూ జనగామ నియోజకవర్గ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, జనగామ జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షురాలు లకవత్ ధన్వంతి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పని చేసిన వారిపైన, అదేవిధంగా పార్టీకి నష్టం చేసిన జనగామ మండలం పెంబర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాంద్రు సిద్దులుని పార్టీ నుండి బహిష్కరిస్తున్నాము అని తెలిపారు. సమావేశంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, పెద్ద రాంచర్ల గ్రామ సర్పంచ్ వల్లాల మల్లేశం, జనగామ మండల యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు ప్రకాశ్ యాదవ్, సీనియర్ నాయకులు గద్ద లక్మణ్, సాదం జంపన్న, సిద్దిరాజ్ యాదవ్, జగదీష్, సాదం చిన్న, సురేష్, వీరస్వామి, రాజు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధికి పట్టం కట్టండి

## -ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నర్సంపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త

గ్రామాలలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని లక్నేపల్లి, రామవరం, గురజాల గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన రెండేళ్ల కాలంలో ప్రజా పాలనను విజయవంతం చేయాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీ ల అమలుకు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో గ్రామాలలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు కూడా లేదని డబల్ బెడ్ రూమ్ ల ఇండ్ల నిర్మాణం పేరుతో ప్రజలను మోసం చేశారన్నారు. నిరుపేదల ఇంటి కల సహకారం కావాలనే లక్ష్యంతో నియోజకవర్గంలో 3500 ఇండ్లు మంజూరి చేయించామని, కొన్ని గ్రామాలలో ఇండ్ల నిర్మాణం ఇప్పటికే పూర్తి అయ్యిందని, మరికొన్ని గ్రామాలలో అభివృద్ధి దశలో ఉన్నాయన్నారు. వచ్చే సంవత్సరానికి మరో 3500 ఇండ్లను ముఖ్యమంత్రి నర్సంపేట నియోజకవర్గానికి కేటాయించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిందే చేస్తుందని అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. బిఆర్ఎస్ నాయకుల అబద్ధపు ప్రచారాలు నమ్మి మరోసారి మోసపోవద్దని, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే వచ్చే మూడేళ్లలో ఆయా గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. రోడ్ల నిర్మాణం, ఉపాధి హామీ పనులు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, రైతుల సమస్యలు, మంచినీటి సమస్య, విద్యుత్ సమస్య ఇలాంటి సౌకర్యాలను గుర్తించి దశలవారీగా ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామన్నారు. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. ఆయనతో పాటు ఆయా గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పీసీసీ సభ్యులు పెండెం రామనంద్, మండల పార్టీ అధ్యక్షులు కత్తి కిరణ్, నర్సంపేట సొసైటీ చైర్మన్ బొబ్బల రమణారెడ్డి, తదితరుల నాయకులు పాల్గొన్నారు.




## శబరిమల యాత్రకు ప్రత్యేక బస్సును సద్వినియోగం చేసుకోవాలి

నర్సంపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త



నర్సంపేట నుండి శబరిమళ కు ప్రత్యేక బస్సును డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి ప్రారంభించారు. తెలంగాణ రాష్ట రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో నుండి ఆదివారం రోజున రాజుపేట అయ్యప్ప గురుస్వామి శానబోయిన నరేష్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు సూపర్ లగ్జరి (36సీట్లు) గల బస్సును శబరిమళ యాత్రను ప్రారంభించారు. నర్సంపేట నుండి మొదటి సారిగా అయ్యప్ప స్వాములకు శబరిమళ యాత్రకు ఆర్టీసీ బస్సును పంపించడం చాలా సంతోషాకరంగా ఉందని ఆమె తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ రాజశేఖర్,డిపో ఉద్యోగులు సాంబయ్య, రవీందర్, రాంబాబు, మాధవ్, యుదిస్టర్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం

దుగ్గొండి, డిసెంబర్ 15, ప్రభాతవార్త

ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందే విధంగా చూస్తామని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్ రాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణీ స్త్రీలకు బీపి, షుగర్ రక్తపూత పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం, రవాణా సౌకర్యం, ఉచిత మందులు, అందేస్తారన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పుట్టిన శిశువుకు మురిపాలు త్రాగించాలన్నారు. ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి డబ్బులు ఖర్చు పెట్టుకోవద్దు అన్నారు. గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకుంటే జన్మించే పసిపాపలు ఆరోగ్యవంతంగా జన్మిస్తారు అన్నారు. సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలు అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాకేష్, సిహెచ్ సలోమి, స్టాఫ్ నర్స్ సబిత, జ్యోతి, సూపర్వైజర్ సంధ్యారాణి, ఏఎన్ఎంలో ప్రభావతి, సునీత, సరిత, ఆశా కార్యకర్తలు రజిత, సునీత, తదితరులు పాల్గొన్నారు.



## కవాతు నిర్వహించిన పోలీసులు

నర్సంపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త

పోలీసుల కవాతు నర్సంపేట మండలంలో 17 వ తేదీన జరుగు ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు, ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛ గా ,ధైర్యంగా వినియోగించుకొనేందుకు మీకు మేమున్నాం అను బరోసా కల్పిస్తూ సోమవారం మండలంలోని కమ్మపల్లి, దాసరిపల్లి, చంద్రయ్యపల్లి, బానోజీపేట, భోజనయక్తండ లో కవాతు నిర్వహించారు. ఇట్టి కవాతు లో నర్సంపేట, దుగ్గొండి సీఐలు రఘుపతి రెడ్డి, సాయి రమణ, ఎస్ఐలు పాల్గొన్నారు.



## స్థానిక ఎన్నికలకు ముగిసిన ప్రచారపర్వం

### మూడో విడత ఎన్నికలకు సర్వం సిద్ధం

నర్సంపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త

స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా గత పది రోజుల నుంచి అధికార ప్రతిపక్ష పార్టీలు పోటాపోటీగా చేపట్టిన ప్రచారం సోమవారం సాయంత్రంతో ముగిసింది. ఇక మూడో విడతలో డివిజన్లోని నాలుగు మండలాల్లో ఎన్నికలు జరగాల్సి ఉండగా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. రెండో విడతలో డివిజన్లోని దుగ్గొండి, నల్లబెల్లి మండలాల్లో సర్పంచ్ ఎన్నికలు జరగగా దుగ్గొండి లో 34 గ్రామాలకు గాను 22 గ్రామాలను కాంగ్రెస్ కైవసం చేసుకోగా 12 గ్రామాలను బిఆర్ఎస్ కైవసం చేసుకుంది. ఇక మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సొంత మండలం అయిన నల్లబెల్లి లో మెజార్టీ గ్రామాలను బిఆర్ఎస్ కైవసం చేసుకున్నప్పటికీ కాంగ్రెస్ సైతం తన ఉనికిని చాటుకుంది. ఈ రెండు మండలాల్లో గతంలో బిఆర్ఎస్ పార్టీ బలంగా ఉండేది గడిచిన అసెంబ్లీ ఎన్నికల నుంచి నేటి సర్పంచ్ ఎన్నికల వరకు పరిశీలిస్తే కాంగ్రెస్ పార్టీ బలంగా పుంజుకుందని చెప్పవచ్చు. ఇక మూడో విడతలో నర్సంపేట, ఖానాపురం, నెక్కొండ, చెన్నారావుపేట మండలాల్లో ఎన్నికలు జరగాల్సి ఉంది. సర్పంచ్ ఎన్నికలలో సత్తా చాటేందుకు అధికార పార్టీ తరఫున ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ప్రతిపక్ష పార్టీ తరఫున మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిలు పోటాపోటీగా ప్రచారాలు నిర్వహించారు. ఆయా మండలాల్లో షెడ్యూల్ ఖరారు చేసుకుని ఉదయం నుంచి సాయంత్రం వరకు విస్తృతంగా ప్రచారాలు నిర్వహించారు. డివిజన్లోని 6 మండలాల్లో 179 గ్రామపంచాయతీలు ఉండగా ఇటీవల నర్సంపేట మున్సిపాలిటీలో 8 గ్రామాలను విలీనం చేస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. ఇక ను 171 గ్రామాలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. ఇప్పటికే దుగ్గొండి, నల్లబెల్లి పూర్తికాగా మిగతా నాలుగు మండలాల్లో రేపు ఎన్నికలు జరగాల్సి ఉంది. అధికంగా సర్పంచులను కైవసం చేసుకునేందుకు రెండు పార్టీల నాయకులు చాలెంజ్గా తీసుకొని ప్రచారాన్ని నిర్వహించారు. బిఆర్ఎస్ హయాంలో కాంగ్రెస్ పార్టీ 179 గ్రామాలకు గాను కేవలం 18 గ్రామాలను మాత్రమే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందారు. దొంతి మాధవరెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం గ్రామాలలో ఆరోగ్యారెంటీల అమలుతోపాటు, ఇందిరమ్మ పాలన ధ్యేయంగా ముందుకు పోతూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవడం వల్ల ఇప్పటికే దుగ్గొండి మండలంలో కాంగ్రెస్ పార్టీ జోరు కొనసాగింది. నల్లబెల్లి మండలంలో సైతం ఆశించిన స్థానాలను కైవసం చేసుకున్నారు. ఇక మిగిలిన నాలుగు మండలాల్లో సైతం అధికంగా సర్పంచ్లను కాంగ్రెస్ ఖాతాలో వేసుకోవాలనే లక్ష్యంతో ఎమ్మెల్యేతో పాటు ఆ పార్టీ నాయకులు ఉత్సాహంగా పని చేస్తున్నారు. అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు సైతం అధికంగా సర్పంచ్లను గెలుచుకోవాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు.

# నల్లబెల్లి మండలంలో గెలుపొందిన సర్పంచులు

నల్లబెల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త



ఆదివారం జరిగిన స్థానిక సంస్థలైన సర్పంచ్ ఎన్నికల్లో మండలంలోని 29 గ్రామపంచాయతీలు ఉండగా అన్ని గ్రామాలలో ఎన్నికల సంఘం రెండో విడత ఎన్నికలు నిర్వహించింది. ఈ నేపథ్యంలో నల్లబెల్లి మండలంలోని గెలిచిన 29 మంది సర్పంచ్లు గ్రామాల వారిగా ఈ విధంగా ఉన్నాయి. అరవయ్య పల్లి గ్రామ సర్పంచ్ గా మాలోతు రామ్ లాల్, ఆసరవెల్లి గ్రామ సర్పంచ్ గా కేలోతు రాజ్ కుమార్, బజ్జుతండా జాటోత్ రవి, దస్తగిరి పల్లి పులి రవి, గొల్లపల్లి బాధావత్ మంజుల, గోవిందా పూర్ పాద్య రజిత, కన్నరావుపేట పల్నాటి మూర్తి, మేడపల్లి అర్రం సాంబయ్య, మూడు చెక్కలపల్లి సభావాత్ కవిత, నల్లబెల్లి నాగేల్లి జ్యోతి, నారక్కపేట దండం సంపత్, రాంపూర్ పురం భాస్కర్, రుద్రగూడెం మంద సుమలత, శనిగరం ఊట్కూరి అశోక్, ముచ్చింపుల తండా మచ్చిక రవీందర్, లెంకాలపల్లి కస్తూరి విజయలక్ష్మి, బుచ్చిరెడ్డిపల్లి భూక్య భద్రమ్మ, ధర్మరావుపల్లి ముష్కి పోషాలు, గుండ్లపహాడ్ కర్దూరీ అనిత, కొండాపూర్ అబ్బుర బోయిన లలిత, మామిండ్ల వీరయ్య పల్లి ఏడాకుల సరోజన, నాగరాజు పల్లి ఎరుకల లలిత, నందిగామ భూక్య భాస్కర్, రామతీర్థం పొదిల వసంత, రేలకుంట వాంకు టోతు హేమలత, అర్షణ పల్లి సిద్ధ సంతోష్, కొండాయిల్ పల్లి ఎరుకల స్వప్న, ముచ్చింపుల ఇస్తారు శేఖర్ గౌడ్, రంగాపురం ఓరుగంటి మాధురి సర్పంచ్లుగా గెలుపొందారు. వీరికి ఎన్నికల రిటర్నింగ్ అధికారులు గెలుపు పత్రాన్ని అందజేశారు.

-కొత్త సర్పంచ్లకు సవాలుగా మారిన సమస్యలు....

సుమారు రెండున్నర సంవత్సరాలుగా స్థానిక సంస్థల ఎన్నికలు జరగకపోవడంతో ప్రత్యేక అధికారుల పాలన గ్రామాలలో కొనసాగింది. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల్లో అనేక సమస్యలు తలెత్తాయి. ఇటీవల జరిగిన స్థానిక సంస్థలైన సర్పంచుల ఎన్నికలతో గత సుమారు రెండున్నర సంవత్సరాలుగా ఉన్నటువంటి సర్పంచులు రెండు సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న సర్పంచ్ పోస్టులు సర్పంచ్ పదవులు భర్తీ కావడంతో నూతన సర్పంచులకు ఇన్నాళ్లుగా ఉన్న గ్రామాలలోని కనీస అవసరాలు అయినా సమస్యలు నూతన సర్పంచులకు సవాలుగా మారాయని స్థానికులు పేర్కొన్నారు. ఏదేమైనాప్పటికీ స్థానిక సంస్థలైన సర్పంచ్ పదవుల ద్వారా గ్రామాలలో ఉన్నటువంటి సమస్యలు పరిష్కారం కావాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ప్రాణాంతకంగా మారిన డంపింగ్ యార్డు

**కాలనీ వాసులకు ప్రభలుతున్న వ్యాధులు**

**తొలగించాలని కాలనీ వాసులు డిమాండ్**

భూపాలపల్లి, డిసెంబర్15, ప్రభాతవార్త

కాలనీ సమీపంలో మున్సిపాలిటి డంపింగ్ యార్డును ఏర్పాటు చేయటం వలన ఆ కాలనీ వాసులు గత కొంత కాలంగా రోగాల బారిన పడుతున్నారు. డంపింగ్ యార్డు వలన కాలనీ వాసులకు ప్రాణాంతకంగా మారింది. భూపాలపల్లి మున్సిపాలిటి చేస్తున్న ఈ





విధానంతో వందలాది మంది కార్మిక కుటుంబాలు వ్యాదుల బారిన పడుతున్నారు. భూపాలపల్లి మున్సిపాలిటి కాలనీలలో సేకరించిన చెత్త చెదారం, వ్యర్థ్య పదార్థాలను ట్రాక్టర్ల ద్వారా మిలినియం క్వార్టర్స్ సమీపంలో గల సింగరేణి స్థలంలో గత కొంత కాలంగా పడవేస్తున్నారు. అంతే కాకుండా వ్యర్థ పదార్థాలకు నిప్పు అంటించటంతో కలుషితమైన పొగ వస్తున్నది. సమీపంలోని మిలినియం క్వార్టర్స్ కు కలుషితమైన పొగ రావటం వలన పీల్చిన కార్మిక కుటుంబాలకు శ్వాస కోశ సంబందిత వ్యాధులు వస్తున్నాయి. అనేక మంది ఈ వ్యాధితో భాదపడుతున్నారు. గాలి వీచినప్పుడు క్వార్టర్స్ కు వ్యాపిస్తుండటంతో వాంతులు, విరేచనాలు వస్తున్నాయి. ప్రజలు నివసించే ప్రదేశాలకు దూరంగా డంపింగ్ యార్డును ఏర్పాటు చేయాల్సిన మున్సిపాలిటి అందుకు విరుద్దంగా కాలనీ వాసులు నివసించే ప్రదేశంకు దగ్గరగా ఏర్పాటు చేయటం పట్ల తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి.

**వెంటనే డంపింగ్ యార్డును తొలగించాలి...గడిపే చక్రపాణి**

మిలినియం క్వార్టర్స్ సమీపంలో కొనసాగుతున్న డంపింగ్ యార్డును తక్షణమే తొలగించాలని కాలనీకి చెందిన గడిపే చక్రపాణి మున్సిపాలిటి అధికారులను కోరారు. గత కొన్నేళ్లుగా డంపింగ్ యార్డు నుండి వచ్చే కలుషితమైన పొగ రావటం వలన కాలనీ వాసులు రోగాల బారిన పడుతున్నారు.



జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## వైభవంగా అయ్యప్ప పడిపూజ

భూపాలపల్లి,డిసెంబర్15, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రాజీవ్‌నగర్‌లో సోమవారం అయ్యప్పస్వామి మహా పడిపూజ అంగరంగ వైభవంగా జరిగింది. సీనియర్ గురుస్వామి తాళ్లపల్లి లక్ష్మీనారాయణ గృహంలో తన స్వహస్తాలతో అయ్యప్పస్వామి పడిపూజ నిర్వహించారు. ముందుగా అయ్యప్పస్వామికి అభిషేకాలు, పూజ కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం వైభవంగా పడి వెలిగించారు. ఈ సందర్భంగా రాజీవ్‌నగర్ అయ్యప్పస్వామి నామ స్మరణతో మారుమ్రోగింది. ఈ పడిపూజ కార్యక్రమంకు సుమారు 300 మంది అయ్యప్పమాలదారులు హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు భాగవతం వీరస్వామి, చల్లూరి ప్రభాకర్, సంది సుధాకర్, రాచకొండ సమ్మయ్య, బొట్ల రాజు, బోయిని వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులు క్రమం తప్పకుండా విధులకు హాజరు కావాలి

భూపాలపల్లి, డిసెంబర్15, ప్రభాతవార్త



కంపనీ ఉత్పత్తి, క్రమశిక్షణను దృష్టిలో ఉంచుకొని ఉద్యోగులు క్రమం తప్పకుండా విధులకు హాజరు కావాలని కేటికే 1 గ్రూప్ ఏజంట్ మాటూరి రవీందర్ కోరారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గని ఆవరణలో గైర్హాజర్ కార్మికులకు సోమవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏజంట్ మాట్లాడుతూ గతంలో కనీస మస్టర్లు 100 ఉండగా ప్రస్తుతం వాటిని 190కి పెంచినట్లు, భూగర్భ గనుల్లో 150 కన్నా తక్కువగా ఉన్న పక్షంలో కంపనీ కఠిన చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఉద్యోగులు క్రమం తప్పకుండా హాజరు కావటం వలన విజయవంతంగా లక్ష్యాలను సాధించటంతో పాటు సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ మాచర్ల రమేష్, సంక్షేమాధికారి ఎలిగేటి సందీప్‌కుమార్, గుర్తింపు, ప్రాతినిద్య సంఘాల నాయకులు తిరుపతి, గట్టురాజు తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాల మండలంలో ఎన్నికైన ఉప సర్పంచ్ లు వీరే

చిట్యాల, డిసెంబర్ 15 ప్రభాతవార్త:

మండలంలో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు ఈనెల 14న ముగిశాయి. సర్పంచ్ అభ్యర్థులతో పాటు వార్డు సభ్యుల ఎన్నికలు ముమ్మరంగా కొనసాగాయి. సర్పంచ్ అభ్యర్థులకు దీటుగా వార్డు సభ్యుల ఎన్నికలు జరిగాయి. సర్పంచ్ ల ప్రక్రియ ముగియగానే ఉప సర్పంచ్ నియామకాలు జరిగాయి. రాత్రి పొద్దుపోయే వరకు ఉపసర్పంచ్ నియామకాలు ఉత్కంఠ భరితంగా సాగాయి. ఈ నేపథ్యంలో ఎట్టకేలకు ఎన్నికల అధికారులు ఉపసర్పంచ్ నియామకాలను చేపట్టారు. చిట్యాల మండలంలో వివిధ గ్రామాలలో ఎన్నికైన ఉప సర్పంచ్ వివరాలను సోమవారం వెల్లడించారు. అందుకు తండా ఉప సర్పంచ్ గా దాసరపు శ్వేత, బావు సింగ్ పల్లి ఉప సర్పంచ్ గా బండి చంద్రకళ, చైన్ పాక ఉప సర్పంచ్ గా అలుగువెల్లి రమణారెడ్డి, చల్లగరిగా ఉపసర్పంచిగా కర్రే స్వప్న, చింతకుంట రామయ్య పల్లి లో దానవేణి రాజ కొమురయ్య, చిట్యాల ఉపసర్పంచిగా బుర్ర లక్ష్మణ్ గౌడ్, దూతుపల్లి ఉపసర్పంచిగా పులి రమేష్, గిద్దె ముత్తారం ఉప సర్పంచ్ గా నునావత్ సమ్మయ్య, గోపాల్ పూర్ ఉప సర్పంచ్ గా ఏకు అనిల్, గుంటూరుపల్లి ఉప సర్పంచ్ గా ముదన నాగరాజు, జడల్ పేట ఉప సర్పంచ్ గా బండి సుజాత, జూకల్ ఉపసర్పంచిగా ఎండి అమర్ సోహెల్, కైలాపూర్ ఉపసర్పంచిగా మేకల తిరుపతి, కొత్తపేట ఉపసర్పంచిగా మొగిలి సంతోష్, లక్షీ ్మపురం తండా ఉపసర్పంచిగా బానోతు అరుణ, ముచ్చినిపర్తి ఉపసర్పంచిగా కందికొండ సదయ్య, నవాబుపేట ఉపసర్పంచిగా కత్తెర శాల రాజయ్య, నైన్ పాక ఉపసర్పంచిగా గడ్డి రాములు, పాచిగడ్డ తండ ఉపసర్పంచిగా జారుపుల శ్రీనివాస్, రామచంద్రపురం ఉపసర్పంచిగా సిరిపురం నరసింగం, తిరుమలాపురం ఉపసర్పంచిగా నల్ల అశోక్, వరికోలుపల్లి ఉపసర్పంచిగా బి సుదర్శన్, వెంచరామి ఉపసర్పంచిగా మేకల శ్యామల, ఒడితల ఉప సర్పంచ్ గా కంపెల్లి శ్రీకాంత్, ఎలేటి రామయ్య పల్లి ఉపసర్పంచిగా మర్రి సమ్మక్క లు నియమితులైనట్లు ఎంపీడీవో జయశ్రీ తెలిపారు.

## సింగరేణి ఆద్వర్యంలో వెల్‌బేబి షో

భూపాలపల్లి, డిసెంబర్15, ప్రభాతవార్త



సింగరేణి ఆవర్భావ దినోత్సవాలను పురస్కరించుకొని సింగరేణి ఏరియా ఆసుపత్రిలో సోమవారం వెల్‌బేబి షో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు జీఎం ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి, సేవా అద్యక్షురాలు సునిత రాజేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిశువుల ఆరోగ్య సమాజ భ్యవిష్యత్‌కు పునాది అని, పుట్టిన మొదటి రోజుల నుంచే సరైన వైద్య సంరక్షణ, పోషణ అందించాల్సిన అవసరం ఉందన్నారు. తల్లిదండ్రులు చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని, సింగరేణి యాజమాన్యం కార్మిక కుటుంబాల సంక్షేమంకు కట్టుబడి ఉందన్నారు. తల్లి బిడ్డల ఆరోగ్య పరిరక్షణే తమ సేవా కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని అన్నారు. చిన్నారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసే ఉద్దేశ్యంతో వెల్‌బేబి షో నిర్వహించటం జరుగుతుందన్నారు. ఏసీఎంఓ డాక్టర్ పద్మర్షు, పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, పర్సనల్ ఆఫీసర్ శ్రవన్‌కుమార్, డాక్టర్ గోపి, నాయకులు ఎం రమేష్, మధుకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏరియాలో పర్యటించిన సింగరేణి చీఫ్ సెక్యూరిటి ఆఫీసర్

భూపాలపల్లి, డిసెంబర్15, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియాలో సింగరేణి చీఫ్ సెక్యూరిటి ఆఫీసర్ పి బాలరాజు పర్యటించారు. పదవి భాద్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా భూపాలపల్లి ఏరియాకు వచ్చిన ఆయనకు జీఎం ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి శాలువా కప్పి మొక్కను అందజేశారు. అనంతరం ఎస్అండ్‌పీసీ కార్యాలయంలో సెక్యూరిటి గార్డ్సు, ప్రవేట్ సెక్యూరిటి గార్డ్‌లు, ఫిమేల్ సెక్యూరిటి సిబ్బందిని పరిచయం చేసుకోవటం జరిగింది. భద్రతా సిబ్బంది పనితీరు, విధి నిర్వహణలో ఎదుర్కోంటున్న సమస్యలు, పరిష్కారాలు తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ భద్రతా వ్యవస్థలో సెక్యూరిటి గార్డుల పాత్ర అత్యంత కీలకమని, విధి నిర్వహణలో క్రమశిక్షణ, అప్రమత్తత, అంకితభావంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెక్యూరిటి ఆఫీసర్ మురళీమోహన్, సీనియర్ ఇన్స్‌పెక్టర్ లక్ష్మిరాజం, జమోదార్ దేవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పొదేం ను కలిసిన నూతన సర్పంచులు

అశ్వాపురం, ప్రభాత వార్త డిసెంబర్ 15

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య ఆధ్వర్యంలో అశ్వాపురం మండలంలో ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మల్లెలమడుగు,సీతారామపురం పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులుగా గెలుపొందిన మచ్చ నరసింహారావు, సబ్కా పిచ్చయ్య లు భద్రాచలం మాజీ ఎమ్మెల్యే,అటవీశాఖ డెవలప్మెంట్ చైర్మన్ పొదేం వీరయ్యను భద్రాచలం లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన వారిని సన్మానించి కాంగ్రెస్ పార్టీ నమ్ముకున్న వారికి అన్యాయం చెయ్యదని,పార్టీని నమ్మినవారిని గుర్తించి పదవులు ఇచ్చేది కాంగ్రెస్ పార్టీ ఒక్కటేనని అన్నారు.ఈ సందర్భంగా మండల పార్టీ నాయకత్వం ను మరియు మల్లెలమడుగు కాంగ్రెస్ పార్టీ నాయకులను అభినందించారు.రానున్న ఎంపిటిసి ఎన్నికల్లో కూడా ఇదే జోష్ తో ఎక్కవ సీట్లను గెలుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తూము పెద్ద రాఘవులు,ఆవుల రవి,బేతం రామకృష్ణ,బచ్చు వెంకటరమణ, మానాది వెంకన్న,మానాది సైదులు, పద్దం నరసింహారావు,గొడ్ల నాగేశ్వరావు,కుంజ భాస్కర్, వేముల వెంకటేష్,వంగూరి మధు,వార్డు సభ్యులు కోరం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# జగ్గుతండా సర్పంచ్ విజయంలో ఒకే ఒక్కడు

**-అందర్ని ఏకం చేసి గెలుపు బాటలో నిలిపిన గుంజ శివ**

**-సర్పంచ్‌గా బొల్లి జయంతి, ఉపసర్పంచ్‌గా గుంజ వీరస్వామి విజయం**




బయ్యారం, డిసెంబర్15, ప్రభాతవార్త: రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో భాగంగా బయ్యారం మండలం జగ్గుతండా గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బొల్లి జయంతి ఘన విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన మూడ్ అమలపై 238 ఓట్ల మెజార్టీ సాధించిన జయంతి జగ్గుతండా గ్రామ ప్రజల ఆదరాభిమానాలు చురగొన్నారు. జగ్గుతండా పంచాయతీ ఓటర్లను ఏకం చేయడంలో గుంజ శివ అందరికి ఆదర్శంగా నిలిచారు. గుంజ శివ గ్రామంలోని అన్ని సామాజిక వర్గాలను ఏకం చేసి వారి అభ్యర్థులను గెలిపించుకొని గ్రామ ఓటర్లతో శభాష్ అనిపించుకున్నారు. సోమవారం ఉప సర్పంచ్ అభ్యర్థి కోసం సమావేశం ఏర్పాటు చేసుకొని గుంజ వీరస్వామిని ఉపసర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గుంజ వీరస్వామి గతంలో జగ్గుతండా ఉపసర్పంచ్‌గా పనిచేసిన అనుభవం ఉంది. ఈ సందర్భంగా వీరస్వామి మాట్లాడుతూ నా గెలుపు కోసం వడ్డెర వాడ ప్రజలు అన్ని విధాలుగా ముందుండి నడిపించారని సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా బొల్లి జయంతి విజయంలో సివిల్ కాంట్రాక్టర్ గుంజ శివ నేతృత్వంలో జగ్గుతండా యువకులను ఒక్కతాటిపై నడిపించి సర్పంచ్ గెలుపులో కీలకపాత్ర పోషించారు. ఈ సందర్భంగా గుంజ శివ మాట్లాడుతూ యువత తల్చుకుంటే రాజకీయాల్లో కూడా తనదైన ముద్ర వేయవచ్చని నిరూపించామని తెలిపారు. సర్పంచ్ జయంతి మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించడంతో పాటు ప్రజల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తానని స్పష్టం చేశారు. గ్రామంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం నిరంతరం గ్రామ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషిచేస్తానన్నారు. ప్రధానంగా గ్రామంలో మిగిలిపోయిన అంతర్గత రోడ్ల నిర్మాణాలు, వీదిలైట్ల ఏర్పాటు, త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు చేపడుతానన్నారు. పేదవారికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను పారదర్శకంగా ప్రజలకు అందిస్తామన్నారు. తన గెలుపు కోసం అహోరాత్రులు శ్రమించి కష్టపడ్డ వడ్డెర సంఘానికి, యువతకు ప్రతి కార్యకర్త రుణం తీర్చుకుంటామన్నారు. తనను ఆశీర్వదించి ఆయా కుల సంఘాలతో పాటు ప్రజలకు గుంజ వీరస్వామి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## బయ్యారంలో అత్యధిక మెజార్టీ సాధించిన వార్డుమెంబర్ శాంత

బయ్యారం, డిసెంబర్15, ప్రభాతవార్త:



రెండోవ విడుత సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఆదివారం జరిగిన పోలింగ్‌లో బయ్యారం గ్రామంలో రాజకీయ వాతావరణం హోరెత్తించింది. మొత్తం 14వార్డులు ఉన్న బయ్యారంలో 14వ వార్డు అత్యంత కీలకంగా మారింది. 14వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థినిగా పోటీ చేసిన పెద్దినేని శాంత 194ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందుతూ రాజకీయంగా బలమైన సందేశాన్ని ఇచ్చారు. ఇంత మెజార్టీ సాధించిన వార్డు మెంబర్ శాంతను బయ్యారం సర్పంచ్ గుగులోతు శాంతి ఘనంగా శాలువాతో సత్కరించారు. వార్డు మెంబర్ స్థాయిలో కాకుండా మెజార్టీ సర్పంచ్ అభ్యర్థి గెలుపులో కూడా నిర్ణయాత్మక పాత్ర పోషించింది. 14వ వార్డులో పెద్దినేని శాంత గెలుపు వెనుక వార్డు స్థాయి రాజకీయ అవగాహన, క్షేత్రస్థాయిలో కష్టపడడం, ఇంటింటి ప్రచారం కీలకంగా నిలిచాయి. ముఖ్యంగా వార్డు మెంబర్ రాజకీయాన్ని అర్థం చేసుకొని నాయకత్వ లక్షణాలతో ముందుకు సాగడం భారీ మెజార్టీకి కారణంగా మారింది. ఈ గెలుపుతో బయ్యారం మండల రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపును పొందగా సర్పంచ్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థికి బలమైన ఆధిక్యం లభించిందని నాయకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## ఎన్నికల విజయవంతంలో అధికారుల పాత్ర కీలకం

**-జెసి లెనిన్ వత్సల్‌టొప్పో**

మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:



పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల విజయవంతానికి ప్రతి ఒక్కరు కృషిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టొప్పొ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు మొదటి, రెండవ విడుతలో అందరు సమన్వయంతో కలిసి పనిచేసి విజయవంతం చేశారని, మూడవ విడుతలో అదేరీతిలో విధులు నిర్వహించి విజయవంతం చేయాలన్నారు. ఆరు మండలాలకు 13మంది జోనల్ అధికారులను నియమించడం జరిగిందని వారు అత్యంత కీలకంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఎన్నికల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలన్నారు. పోస్టల్ బ్యాలెట్, పోలింగ్ స్టేషన్ లో అన్ని మౌలిక వసతులు ఉండే విధంగా చూసుకోవాలని, ఎన్నికల సామాగ్రి, బ్యాలెట్, భోజన వసతి, త్రాగునీరు, టెంట్స్, చైర్స్ సదుపాయం కల్పించాలని సూచించారు. అనంతరం జిల్లా మాస్టర్ ట్రైనర్స్ ప్రవీణ్‌కుమార్, జోనల్ అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించి తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు.

## రైల్వే మెయింటనెన్స్ ప్రాజెక్టును ఈ ప్రాంతంలోనే నిర్మించాలి

మహబూబాబాద్ టౌన్, డిసెంబర్15, ప్రభాతవార్త:



మహబూబాబాద్‌కు కేటాయించిన రైల్వే మెగా మెయింటనెన్స్ ప్రాజెక్టును ఈ ప్రాంతంలోనే కేటాయించాలని సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బి.అజయ్ సారథిరెడ్డి కోరారు. ప్రాజెక్టు యొక్క సంపూర్ణ సమగ్ర వివరాల సమాచారం ఇవ్వాలని కలెక్టరేట్‌లోని సమాచార హక్కుచట్టం కింద వివరాలను కోరుతూ వినతి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని చేయకుండా ఈ ప్రాంతానికి తీరని అన్యాయం చేశారని, ప్రస్తుతం రైల్వే ప్రాజెక్టు కూడా తరలిపోతుందని ప్రచారం జరుగుతుందని దీనిపై బిజెపి నేతలు స్పందించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ప్రాజెక్టును ఈ ప్రాంతంలోనే నిర్మించాలని లేనియెడల దశల వారిగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, ప్రవీణ్, శ్రావణ్, శ్రీనాథ్, నరేష్ పాల్గొన్నారు.

## గార్ల మండల పంచాయతీల్లో ఉపసర్పంచ్‌ల ఎన్నిక



గార్ల, డిసెంబర్15, ప్రభాతవార్త: మండలంలో పంచాయతీ ఎన్నికలు పూర్తి కాగా అనంతరం ఉపసర్పంచ్‌లను ఎన్నుకున్నారు. బాలాజీపేటలో ఉపసర్పంచ్‌గా బాలు, బిఆర్ఎస్ తండాలో దివ్య, బుద్దారంలో సురేష్‌కుమార్, చిన్నబంజర తండాలో భద్ర, చిన్న కిష్టాపురంలో శారధ, గోపాలపురంలో శ్రీనివాస్, కొట్యానాయక్ తండాలో భూక్య లక్ష్మి, మద్దివంచలో కైల్లా, ముల్కనూర్‌లో కోటేశ్వరరావు, పెద్ద కిష్టాపురంలో శివ, పినిరెడ్డిగూడెంలో కోండల్‌రావు, పోచారంలో సురేష్, పుల్లూరులో కీమా, రాజుతండాలో శ్రీను, రాంపురంలో వెంకటరెడ్డి, సత్యనారాయణ పురంలో భారతి, సీతంపేటలో పద్మ, శేరిపురంలో రమేష్, మర్రిగూడెంలో లిల్లిలను ఎన్నుకున్నారు. అదే విధంగా గార్ల మేజర్ గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మహ్మద్ జరీనా బేగం ఉప సర్పంచ్‌గా ఎన్నికైంది. మర్రిగూడెంలో ఉపసర్పంచ్ ఎన్నిక కోసం కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్-6, బిఆర్ఎస్-5, స్వతంత్ర్య అభ్యర్థి-1 గెలువగా ఉపసర్పంచ్ ఎన్నిక విషయంలో ఇరు పక్షాల మధ్య వాదోపవాదాలు జరిగి ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సమాచారం తెలుసుకున్న ఎస్సై సాయికుమార్ అక్కడకు చేరుకొని ఇరు వర్గాలను శాంతింపజేశారు. అనంతరం ఉపసర్పంచ్‌గా స్వతంత్ర్య అభ్యర్థి బానోత్ జల్లిని ఎన్నుకున్నారు.

## బయ్యారం మండలంలో గెలుపొందిన సర్పంచ్‌లు వీరే

బయ్యారం, డిసెంబర్15, ప్రభాతవార్త:



బయ్యారం మండలంలో గ్రామపంచాయతీకి జరిగిన ఎన్నికల్లో వివిధ పార్టీలు బలపర్చిన అభ్యర్థులు 29మంది విజయం సాధించారు. వారిలో బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా శాంతి స్వల్ప మెజార్టీతో 3ఓట్లతో గెలుపొందారు. అల్లిగూడెం సర్పంచ్‌గా చింత ప్రసాద్, బాలాజి పేటలో పార్వతి, బాల్యతండాలో దేవోజి, చర్లపల్లిలో బాలకృష్ణ, గౌరారంలో లలిత, గురిమెళ్లలో భద్రయ్య, ఇర్సు లాపురంలో సరోజిని, ఇసుకమేదిలో కృష్ణకుమారి, జగ్గాత్రావుపేట లో మోహన్, జగ్గుతండాలో జయంతి, కాచనపల్లిలో రేవతి, కంబాలపల్లిలో నీలమ్మ, కస్తూరి నగరంలో రవి, కోటగడ్డలో వరలక్ష్మి, కొత్తగూడెంలో సుమలత, కొత్తపేటలో భూక్య ప్రవీణ్‌నాయక్, కోయగూడెంలో లింగ, మిర్యాల పెంటలో కవిత, మొట్లతిమ్మాపురంలో సాంబయ్య, నామలపాడులో దీప, నారాయణ పురంలో బాలకృష్ణ, నర్సాతండాలో ప్రేమలత, రామచంద్రాపురంలో వనిత, సింగారంలో సరస్వతి, ఉప్పలపాడులో వెంకన్న, వెంకటాపురంలో కృష్ణ, వెంకట్రాంపురంలో శివాజి, సంతులాల్‌పోడులో స్వంతంత్ర్య అభ్యర్థి ఏకగ్రీవం కాగా ఎన్నికల నియమావళి ప్రకారం ఎన్నికల అధికారులు సర్పంచ్ గెలుపును అధికారికంగా ప్రకటించబడలేదు.

## మూడో విడుత ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

మహబూబాబాద్ టౌన్, డిసెంబర్15, ప్రభాతవార్త: గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా జిల్లాలో మూడో విడుత ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో మాట్లాడుతూ మూడో విడుత ఎన్నికలు జరిగే ప్రదేశాల్లో ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు. ఎన్నికల బ్యాలెట్, సామాగ్రి, డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్‌లో సిబ్బందికి అన్ని వసతులు కల్పించాలని పోలింగ్, కౌంటింగ్ కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్ట్రాంగ్‌రూంల వద్ద బ్యాలెట్ పేపర్స్‌ను జాగ్రత్తగా భద్రపరుచాలని, ప్రత్యేక అధికారులు, జోనల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు, పోలింగ్ సిబ్బంది వారికి కేటాయించిన విధుల్లో అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. మొదటి, రెండవ విడుతలో విజయవంతంగా పోలింగ్ నిర్వహించారని అదే స్పూర్తితో సిబ్బంది సమన్వయంతో కలసి పనిచేసి మూడవ విడుత ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లెనిన్‌వత్సల్‌టొప్పొ, కె.అనిల్‌కుమార్, జెడ్పీసీఈవో పురుషోత్తం, డిపిఒ హరిప్రసాద్, మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపిడివోలు, తహశీల్దార్లు, ఎంపిఒలు పాల్గొన్నారు.

## శ్రీధర్మ శాస్త్ర సేవాసమితి ఆధ్వర్యంలో అన్నదానం

గార్ల, డిసెంబర్15, ప్రభాతవార్త: శ్రీ ధర్మశాస్త్ర అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం గార్ల పట్టణంలోని లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో అయ్యప్పస్వామి మాలాధారణ స్వాములకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా 200కేజిల బియ్యాన్ని గురుస్వాములు విజయరాముడుస్వామి, కోండల్‌రెడ్డిస్వామి, వెంకటేష్, రాము, ఉపేందర్, సేవాసమితి సభ్యులు రమేష్, పూర్ణచందర్, నానిలు అందజేశారు

## తండాను అభివృద్ధి చేయండి

**ఉప ముఖ్యమంత్రిని కలిసిన హనుమాన్ నగర్ తండ సర్పంచ్ గుగులోత్ అశోక్ నాయక్**

నెల్లికుదురు, డిసెంబర్ 15, ప్రభాతవార్త



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి విక్రమార్కను మండలంలోని హనుమాన్ నగర్ తండ(తార సింగ్ బావి)నూతనంగా ఎన్నికైన సర్పంచ్ గుగులోతు అశోక్ నాయక్ రాష్ట్ర రాజధాని హైదరాబాదులో ప్రజాభవన్ లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సత్కరించారు. భట్టి జీ... అభివృద్ధికి నోచుకోని కెసిఆర్ తండా నిద్రించిన మా తండాను అభివృద్ధి చేసే బాధ్యత మీరే తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అశోక్ నాయక్ మాట్లాడుతూ.. గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తండా నిద్ర చేసిన మా తండా.. మా ఇల్లు.. అభివృద్ధికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తండా అభివృద్ధి బాధ్యత మీరే తీసుకోవాలని ఉపముఖ్యమంత్రిని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వ హయాంలో తండా అభివృద్ధికి ఆమడ దూరంలో నెట్టివేయబడిందనిమీరే బాధ్యత తీసుకొని ఇందిరమ్మ ఇండ్లు అధిక మొత్తంలో మంజూరు చేయాలని కోరినట్లు అశోక్ నాయక్ తెలిపారుఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యాకూ(లక్కీ)నాయక్, కాంట్రాక్టర్ బిక్షం నాయక్, యాకుబ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రఘునాథపల్లి ఉపసర్పంచ్‌గా ద్యావర యాకయ్య

రఘునాథపల్లి, డిసెంబరు 15 ప్రభాతవార్త :



రఘునాథపల్లి గ్రామ ఉపసర్పంచ్‌గా 4వార్డు మెంబర్ ద్యావర యాకయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రఘునాథపల్లి సర్పంచ్ వార్డు సభ్యులకు, పార్టీ నాయకులకు అయన హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. త్వరలో స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిసి గ్రామాన్ని అభివృద్ధి చేయడం కోసం పార్టీలో చేరడం జరుగుతుందన్నారు.

## వీఎస్ఆర్ నగర్ సర్పంచ్‌గా గొడుగు రేణుక కమలాకర్ విజయం

**- వార్డుసభ్యుల విజయం వన్‌సైడ్**

**- కాంగ్రెస్ -5, టీఆర్ఎస్ - I**

బచ్చన్నపేట, డిసెంబరు 15 ప్రభాతవార్త :

ఎప్పుడెప్పుడాని ఎదురుచూస్తున్న సర్పంచ్, వార్డ్ సభ్యుల ఎన్నికల ఉత్కంఠకు ఆదివారం తెర ముగిసింది. బచ్చన్నపేట మండలం విఎస్ఆర్ నగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గొడుగు రేణుక కమలకర్ 111 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించగా తన ప్యానల్‌లోని వార్డ్ సభ్యులు 5మంది గెలవడంతో వార్ వన్ సైడ్‌గా కనబడింది. గ్రామంలో 6వార్డులు ఉండగా రెండో వార్డు టిఆర్ఎస్ విజయం సాధించగా మిగతా ఐదు వార్డులు కాంగ్రెస్ అభ్యర్థులు విజయదుందిబి మోగించింది.



## విద్యార్థులకు స్కూల్‌బ్యాగ్‌లు నోట్‌బుక్స్ పంపిణీ


రఘునాథపల్లి, డిసెంబరు 15 ప్రభాతవార్త :



సూర్య లయన్స్ కప్సూర్య లయన్స్ క్లబ్ జనగామ ఆధ్వర్యంలో రఘునాథపల్లి మండలంలోని వెల్ది జడ్పీఎస్ఎస్ పాఠశాలలో సోమవారం విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, నోట్ బుక్స్‌లు పంపిణీచేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అలవర్చుకొని మత శిఖరాలను అధిరోహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ రఘునందన్ రెడ్డి, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు దయాకర్ రమణారెడ్డి రవీందర్‌రెడ్డి, బైరపాక మనోహర్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు, ప్రజలు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కేయూ-మాలవియా మిషన్ టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రాం

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 15 ప్రభాతవార్త :



"కాకతీయ విశ్వవిద్యాలయం – మాలవియా మిషన్ టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రాం" సంయుక్త నిర్వహణలో "ఎన్.ఈ.పీ. ఓరియంటేషన్ సెన్సిటైజేషన్" ఆన్‌లైన్ కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. విశ్వవిద్యాలయం తరపున ఈ కార్యక్రమాన్ని కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డా.బి. రమ, విభాగ సహాయ ఆచార్యులు డా.డి.రమేష్ సమన్వయం చేస్తున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆచార్య వెంకట్రామరెడ్డి మాట్లాడుతూ విద్యా వ్యాప్తిలో సమానత్వాన్ని పెంపొందించడంతో పాటు బోధన నాణ్యతను మెరుగుపరచడంలో డిజిటల్ సాంకేతికత జాతీయ విద్యా విధానంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. సౌకర్యవంతమైన, సమ్మిళిత అభ్యాసకేంద్రీకృత విద్యకు మద్దతుగా డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు, ఆన్‌లైన్ అభ్యాస సాధనాలు, వర్చువల్ ప్రయోగశాలలు, ఇకంటెంట్ వినియోగాన్ని ఎన్ఇపి ప్రోత్సహిస్తుందన్నారు. భౌగోళిక, సామాజికఆర్థిక అంతరాలను తగ్గించేందుకు బ్లెండెడ్ లెర్నింగ్, డిజిటల్ రిపోజిటరీలు, అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్స్, ఆన్‌లైన్ ఉపాధ్యాయ శిక్షణ వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తుందని వివరించారు. కాంపస్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య టి. మనోహర్ మాట్లాడుతూ, జాతీయ విద్యా విధానం–2020 భారతదేశ విద్యా వ్యవస్థలో ఒక మైలురాయి సంస్కరణగా నిలుస్తుందని, ఇది ఉన్నత విద్యను సమగ్ర, బహుళ విభాగ, సమ్మిళిత మరియు నైపుణ్యాధారితంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రూపొందించబడిందన్నారు. ఈ దార్శనికతను ఆచరణలోకి తీసుకురావడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమం యూజీసీ కెరీర్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ (సీఎఎస్) అవసరాలకు అనుగుణంగా ఉందని పేర్కొని, పాల్గొనే వారందరూ సెషన్లలో చురుకుగా పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములుకి నివాళి

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్15:

అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని మణుగూరు వాసవి క్లబ్, వనితా వైభవం అధ్యకులు శ్యామ్, అంజలి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. తొ లుత ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు దోసపాటి నాగేశ్వరరావు , వాసవీ క్లబ్ ప్రతినిధులు కడవెండి విశ్వనాథ, బండారు నరసింహ రావు, చిటూరు శేషు బాబు , మోహన్ రావు, స్వరాజ్యం, ఇందుమతి తదితరులు పాల్గొన్నారు.




## సిఐటియు మహాసభలను జయప్రదం చేయాలి

నెల్లికుదురు, డిసెంబర్ 15, ప్రభాతవార్త




ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖలో నిర్వహించే సిఐటియు మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి పెరుమండ్ల బాబు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మండల ఆల్ హమాలి వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) మండల కార్యదర్శి కారం రవి సీఐటీయూ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నెల్లికుదురు మండల కార్యదర్శి పెరుమాండ్ల బాబుగౌడ్ మాట్లాడుతూ ఈనెల 31 నుండి జనవరి 4వ తారీఖు వరకు విశాఖపట్నంలో జరగబోవు అఖిలభారత సిఐటియు 18 మహాసభలు జయప్రదం చేయాలని కార్మికులకు కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోర్టులను రద్దు చేయాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఇజంపల్లి ఐలేష్ సురేష్ శీను, కె శ్రీను పూజారి, ఉప్పలయ్య ఎంకన్న ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## గ్రామ అభివృద్ధి నా లక్ష్యం : సర్పంచ్ యాసం సంధ్య రమేష్

**జిపి పాలకవర్గానికి సన్మానం**

నెల్లికుదురు, డిసెంబర్ 15, ప్రభాత వార్త

గ్రామ అభివృద్ధి నా ప్రధమ లక్ష్యమని మండలంలోని నైనాల గ్రామ సర్పంచ్ యాసం సంధ్య రమేష్ అన్నారు. సోమవారం మండలంలోని నైనాలలో మానుకోట టైమ్స్ డిజిటల్ మీడియా ఆధ్వర్యంలో నూతనంగా గెలుపొందిన గ్రామపంచాయతీ పాలక వర్గాన్ని ఘనంగా సత్కారం చేసి జ్ఞాపికను అందచేశారు. అనంతరం ఆమె ఉప సర్పంచ్ పెరుమాండ్ల ఉపేందర్ గౌడ్ తో కలసి మాట్లాడుతూ... పాలకవర్గం సమిష్టి సహకారం, ప్రజల భాగ్యస్వామ్యంతో గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. మానుకోట టైమ్స్ న్యూస్ ఛానల్ ప్రజా సమస్యల్ని మరింత వెలికి తీసి అభివృద్ధిలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో ఎం టి న్యూస్ ఛానల్ అధినేత బొడ్డు అశోక్, కెమెరా పర్సన్ చదల యాకాంతం, ప్రజా వైద్యులు ఖమ్మంపాటి యాకయ్య, వార్డ్ సభ్యులు మంద యాకయ్య, గిరిశెట్టి కరుణ రమేష్, శివార్ల ఎలేంద్ర కొమరయ్య, యాసం వెంకన్న, బొడ్డు విజయ్ కుమార్, ఆకుల వెంకటేష్, ఆకుల జ్యోతి మల్లేష్, నారబోయిన రమ గుట్టయ్య, గ్రామస్తులు ఆవుల సాయిమల్లు, బత్తిని అజయ్, జాగిరి మహేందర్, దర్గయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## మానుకోట నుండి రైల్వే మెగా మెయింటెనెన్స్ డిపో తరలింపు ప్రయత్నాలను అడ్డుకుందాం

.. కేసముద్రం డిసెంబర్ 15 ప్రభాతవార్త...

..రైల్వే మెగా మెయింటెనెన్స్ డిపో సాధన కమిటీ ఆధ్వర్యంలో కేసముద్రం మండలంలో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజకీయ, కుల, ప్రజా సంఘాల బాధ్యులు పాల్గొని వారు మాట్లాడుతూ గత కొన్ని మాసాల క్రితమే మహబూబాబాద్ లో రైల్వే మెగా మెయింటెనెన్స్ డిపో ఏర్పాటు రైల్వే శాఖ ఉత్తర్వులు విడుదలచేయాగ, ఈ మెగా డిపో ను సాంకేతికత పేరుతో వేరే ప్రాంతానికి తరలించాలనే ప్రయత్నాలను జిల్లా ప్రజలు అడ్డుకుంటారని వక్తలు తెలిపారు... ఈ పరిశ్రమ లేని వెనుకబడిన, గిరిజన జిల్లా అయిన మహబూబాబాద్ ప్రాంతం లోనే ఏర్పాటు చేస్తే అనేక మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి కలిగే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కంచ వెంకన్న లో డిపో




సాధన కమిటి కన్వీనర్ డోలి సత్యనారాయణ, కో ఆర్డినేటర్ మైస శ్రీనివాసులు, నాయకులు చాగంటి కిషన్, ఈసం లక్ష్మీ నారాయణ,బొబ్బల యాకుబ్ రెడ్డి, శివారపు శ్రీధర్ ,ఆవుల కట్టయ్య, సామల సోమనర్సయ్య , కె.అరుణ్ కుమార్,మందుల కృష్ణమూర్తి, దారవాత్ రమేష్, సోమ విష్ణు వర్ధన్, దండు శ్రీనివాస్, సిరి నాయక్, నారాయణ, సురేందర్, వెంకన్న,మామిడాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు పాల్గొనడం జరిగినది




## మిత్రుడికి చేయూత

కేసముద్రం డిసెంబర్ 15 ప్రభాతవార్త



మండలంలోని కేసముద్రం గ్రామ ఉన్నత పాఠశాలకు చెందిన 2003 04 బ్యాచ్ పూర్వ విద్యార్థులు కష్టాల్లో ఉన్న తమ స్నేహితుడికి అండగా నిలిచారు. అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాడని తెలుసుకొని అందరూ కలిసి విరాళాలు సేకరించి ఆ డబ్బును స్నేహితుడికి అందజేసి స్నేహం విలువను చాటి చెప్పారు.మహమూద్పట్నం చెందిన మందుల రవీందర్ గత కొన్ని నెలలుగా (బ్రెయిన్ స్ట్రోక్ )అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. అనారోగ్యంతో పాటు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న రవీందర్ గురించి తెలుసుకున్న బాల్యమిత్రులు తమ వంతు సాయం అందించేందుకు విరాళాలు సేకరించగా వచ్చిన మొత్తం రూ. 22 వేలు మిత్రుడికి అందజేశారు. శతకోటి నగేష్, కొణతం సుభాష్, పాశికంటి నరేష్, పెద్దబోయినా ఉపేందర్ లు మిత్రుల తరుపున ఆ డబ్బును రవీందర్ కు అందజేశారు. ప్రభుత్వం కూడా ఆ నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## బి జె పి వార్డు సభ్యులకు సన్మానం

గూడూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త.

ఎన్నికల్లో మండలంలోని భూపతిపేట, చిన్నఎల్లాపురం గ్రామాల్లో వార్డు సభ్యులుగా బిజెపి మద్దతుతో పోటీ చేసి గెలిచిన వారిని బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం సన్మానించారు. ఈ మేరకు పార్టీ మండల అధ్యక్షుడు రాసమల్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలోభూపతిపేట 3 వ వార్డు సభ్యురాలు భూక్య పల్లవి, 4వ వార్డు సభ్యురాలు కొణిదల ఉమ, 7వ వార్డు సభ్యురాలు జక్కుల శ్రీలత, చిన్నఎల్లాపూర్ పంచాయతీ 8వ వార్డు సభ్యుడు మీసా కుమారస్వామిలను



శాలువాల తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చెల్పూరి వెంకన్న, జిల్లా కౌన్సిల్ మెంబర్ మెరుగు మల్లయ్య, మాందారపు సాంబయ్య, పడాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మల్లిఖాంభ మనో వికాస కేంద్రంలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి.

.ప్రభాతవార్త సుబేదారి

;తెలంగాణ తెలుగు అమెరికా సంఘం ఆధ్వర్యంలో హనుమకొండ నీళ్ళలోని మల్లిఖాంభ మనో వికాస కేంద్రంలో మానసిక వికలాంగుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు, వారి సతీమణి శ్రీమతి నాయిని నీలిమ రెడ్డి గారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, మానసిక వికలాంగుల సంరక్షణ సమాజ బాధ్యత అని, వారికి అవసరమైన వైద్య సేవలు అందించడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని అన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షి ంచారు.శిబిరంలో వైద్యులు మానసిక వికలాంగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి,




అవసరమైన వైద్య సలహాలు అందించారు. కేంద్ర నిర్వాహకులు, తెలంగాణ తెలుగు అమెరికా సంఘం ప్రతినిధులు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు..అమెరికాలో స్థిరపడినప్పటికి సొంత గడ్డ మీద మమకారంతో సామజిక సేవ కార్యక్రమాలు చేయడం పట్ల వారిని ఎమ్మెల్యే గారు అభినందించారు.

## పరిశుద్ధ్య కార్మికులకు స్వెటర్స్ పంపిణీ

కేసముద్రం, డిసెంబర్ 15, ప్రభాతవార్త

కేసముద్రం స్టేషన్,దన్నసరి, సబ్ స్టేషన్ తండా,విలేజ్ కేసముద్రం, అమీనపురం గ్రామాల పరిశుద్ధ్య కార్మికులకు 85 మందికి వేం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వెటర్స్, జాకెట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి ,కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు ,జిల్లా ట్రాన్స్పోర్ట్ అథారిటీ సభ్యులు రావుల మురళి ,డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి ఈ సందర్భంగా వేం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ వేం కృష్ణ భార్గవ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి శ్రీనివాస రావు,బండారు దయాకర్,తెరల శ్రీనివాస్,మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ చిదురాల వసంతరావు, ఎండీ ఆయుబ్ ఖాన్,వేముల శ్రీనివాస్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక నాగరాజు,మాజీ సర్పంచ్ ముదిగిరి సాంబయ్య,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోలేపల్లి వెంకట్ రెడ్డి,కొండా సురేష్,సమ సుధాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్,కళ్ళెం శ్రీనివాస్ రెడ్డి,బాలు,శ్రీనివాస్,యూత్ జిల్లా కార్యదర్శి తోట అఖిల్,భూక్య అరుణ్,పాల ముకేష్,కాత్రేవుల హరి కృష్ణ, సుధాగాని శరత్ పాల్గొన్నారు.

## ప్రతి కాలనీ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం

అన్నీ డివిజన్ లలో అభివృద్ధి పనులు వేగవంతంగా సాగుతున్నాయి..
శంకుస్థాపన చేసిన ప్రతి పని నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా ప్రణాళికలు చేస్తున్నాం.
.ప్రజల భాగస్వామ్యంతో రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి.
.నా దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్న.



ప్రభాతవార్త సుబేదారి:

.కాజీపేట,హనుమకొండ లలో పలు డివిజన్ లలో సుమారు రూ.1.70 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయంగా ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు పేర్కొన్నారు.సోమవారం రోజున గౌరవ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు నియోజవర్గ పరిధిలోని 47



వ డివిజ బోడగుట్ట,31 వ డివిజన్ శాయంపేట లీది కాలనీ,8 వ డివిజన్ గుడి బండల్ లలో సుమారు రూ.1.70 కోట్లతో అంతర్గత రోడ్ల నిర్మాణం,సైడ్ డ్రైన్ ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయా డివిజన్ లలో పర్యటించిన ఎమ్మెల్యే గారు నేరుగా ప్రజలతో మాట్లాడి స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.గత పాలకుల నిరక్ష ్యంతో వెనుకబడిన ప్రతి కాలనీలో అభివృద్ధి మరియు మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు.ఇప్పటికే నియోజవర్గంలోని అన్ని డివిజన్ లలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని,శంకుస్థాపన చేసిన అనతి కాలంలోనే పూర్తి స్థాయి నాణ్యత ప్రమాణాలు పాటించి పనులు జరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.గతంలో పలు కాలనీల్లో కనీస వసతులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్న చాలా కాలనీలకు మెరుగైన సౌకర్యాలు కల్పించామని తెలిపారు.ప్రజా ప్రభుత్వం ఏర్పాటు జరిగిన తరువాత నియోజకవర్గం ప్రత్యేక అభివృద్ధి జరుగుతున్నదని,రానున్న రోజుల్లో మరింత మెరుగైన పాలన అందిస్తామని అన్నారు.బోడగుట్ట గ్రామానికి ప్రధాన రహదారి నుంచి రోడ్డు వెడల్పు చేయాలని స్థానిక ప్రజలు కోరగా సంబధిత అధికారులకు ప్రణాళికల్ని సిద్ధం చేయాలని సూచించారు.శాయంపేట దళిత కాలనీలో చాలా వరకు నూతన రోడ్లు వేశామని మిగిలిన అన్ని రోడ్లు కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమాలలో ఎమ్మెల్యే గారి వెంట స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు,అధికారులు ఉన్నారు.

## గూడూరులో చేప పిల్లల పంపిణీ

గూడూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త



ప్రభుత్వ ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మండలంలోని వివిధ మత్స్యపారిశ్రామిక సొసైటీలకు సోమవారం చేప పిల్లల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ మేరకు గూడూరు మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో జిల్లా మత్స్యశాఖ అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మత్స్య కార్మికులకు చేప పిల్లలు అందజేశారు. మండలంలోని 81 చెరువులకు 13.17 లక్షల చేప పిల్లలను పంపిణీ చేసినట్లు శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు అశోక్, శ్రీకాంత్ లతోపాటు సొసైటీల అధ్యక్షులు, మత్స్యశాఖ సిబ్బంది, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పలువురు పాల్గొన్నారు.

# 3వ విడత ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

## -జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో

3వ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయం నుండి 3వ విడత గ్రామ పంచాయతి ఎన్నికలు జరుగనున్న కాటారం, మల్హర్, మహదేవపూర్, మహాముత్తారం మండలాల రెవెన్యూ, ఎంపీడీఓలు, మండల ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 3వ విడత నిర్వహణలో భాగంగా 16న పోలింగ్ మెటీరియల్ పంపిణీ, 17వ తేదీన పోలింగ్, 2 గంటల తదుపరి ఓట్లు లెక్కింపు తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు. మొదటి, రెండవ విడతల్లో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా



నిర్వహించారని భాగస్వాములైన అధికారులను, సిబ్బందిని అభినందించారు. అదే స్ఫూర్తితో 3వ విడత జరుగనున్న ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. విధులు కేటాయించిన సిబ్బంది 16వ తేది ఉదయం 10 గంటల వరకు మెటీరియల్ పంపిణీ కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు. పోలింగ్ మెటీరియల్ తీసుకున్న తదుపరి పరిశీలన అనంతరం కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకుని 17వ తేదీన జరుగనున్న పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. 17వ తేదీన ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభం కావాలని తెలిపారు. పోలింగ్ ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరుగుతుందని, తదుపరి మధ్యాహ్నం 2గంటల నుండి ఓట్లు లెక్కింపు ప్రక్రియ ప్రారంభించాలని ఆదేశించారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో వయోవృద్ధులు, దివ్యాన్గుల సౌలభ్యతకు వీల్ చైర్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. మండల పర్యవేక్షణ అధికారులు పోలింగ్ సరళిని పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఓటర్లు అధికంగా పోలింగ్ కేంద్రాలకు అదనపు సిబ్బందిని నియమించాలని సూచించారు. క్రిటికల్, సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్, మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, డిపిఓ శ్రీలత, డీఈఓ రాజేందర్, డిఆర్డీఓ బాలకృష్ణ, నాలుగు మండలాల ఎంపీడీఓలు, తహసిల్దార్లు, ఎంపీఓలు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు..

# ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

ఖానాపురం, డిసెంబర్ 15, ప్రభాతవార్త

ఈనెల 17న జరగనున్న మూడో విడత ఎన్నికల ఏర్పాట్లను కలెక్టర్ డాక్టర్ సత్య శారద సోమవారం మండలంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించి పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ రోజున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి పంపిణీ, బ్యాలెట్ బాక్సుల సీల్, లాజిస్టిక్స్ నిర్వహణ, ఎన్నికల సిబ్బంది కేటాయింపు తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. సమర్థవంతమైన, పారదర్శకమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేలా అన్ని శాఖలతో పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన బ్యాలెట్ పేపర్లు, ఎన్నికల సామాగ్రికి, పోలింగ్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈవో రామ్ రెడ్డి, ఆర్డీవో ఉమారాణి, సుమ, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, బిసిడిఓ పుష్పలత, డిఎస్సిడిఓ భాగ్యలక్ష్మి, ఎంపీడీవో అద్వైత, ఎమ్మార్వో రమేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# 17న జరిగే మూడవ విడత పోలింగ్ సమన్వయంతో నిర్వహించాలి

## - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



మొదటి, రెండవ విడత ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించినట్లే మూడవ విడత ఎన్నికల్లో వివిధ శాఖల అధికారులు సమన్వయంగా పనిచేసి పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. ఈనెల 17వ తేదీన మూడవ విడత ఎన్నికలు జరిగే దేవరుప్పుల, పాలకుర్తి, కొడకండ్ల మండలాల్లో చేయాలిసిన ఏర్పాట్లపైన అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, జడ్పీ సీఈఓ, ఆర్డివోలు, డిఆర్డీవో, డి.ఎస్‌డిఓ, ఆర్టీఓ, మండల స్పెషల్ అధికారులు, డీల్పిఓ, కలెక్టరేట్ ఏఓ, సూపరింటెండెంట్‌లు, ఈడి ఏం, తహసీల్దార్‌లతో సోమవారం కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా గూగుల్ మీటింగ్ ద్వారా రివ్యూచేసి డిస్ట్రిబ్యూషన్ సెంటర్, పోలింగ్, కౌంటింగ్ మొదలగు అంశాలమీద దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో మెటీరియల్ పంపిణి సరిగ్గా జరగాలన్నారు. పోలింగ్ అధికారులకు నాణ్యమైన ఆహారం తదితర సదుపాయాలు ఉండాలన్నారు. పోలింగ్‌కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు ఉండాలన్నారు. కౌంటింగ్ వేగవంతం అయ్యేందుకు సరిపడా సిబ్బందిని పెట్టుకోవాలన్నారు. పోలింగ్ రోజే ఉపసర్పంచ్ ఎన్నిక కూడా పూర్తి చేయాలన్నారు. పోలింగ్, కౌంటింగ్‌కి సంబందించి నరిపోర్ట్‌లన్ని నిర్దేశిత సమయంలో ఫార్మాట్‌లకు తగ్గట్టుగా టి-పోల్‌లో సబ్మిట్ చేయాలన్నారు. నోడల్ అధికారులు, ఆర్డీఓలు, తహసీల్దార్‌లు, ఎంపీడీఓలు, పోలీస్ అధికారులు, మండల స్పెషల్ అధికారులు, జోనల్ ఆఫీసర్‌లు, ఆర్వోలు, పిఓలు, ఓపిఓ లు, మైక్రో అబ్జర్వర్‌లు, వివిధ శాఖలకి చెందిన అధికారులు సమన్వయంగా పనిచేసి మూడవ విడత ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా కృషి చేయాలన్నారు.

# సివిల్ ఆస్పత్రిలో పునః ప్రారంభమైన ప్రసవాలు

చిట్యాల, డిసెంబర్ 15 ప్రభాతవార్త;



మండల కేంద్రంలోని సివిల్ ఆసుపత్రిలో గత కొంతకాలంగా నిలిచి పోయిన ప్రసవాలు సోమవారం నుండి పునః ప్రారంభమయ్యాయి. గైనకాలజిస్ట్ కావ్య విధుల్లో చేరడంతో ప్రస వాలు అందుబాటులోకి వచ్చాయి. ఆస్పత్రి ఆసుపత్రి సూపరిండెంట్ శ్రీకాంత్ అనస్తియా వైద్య సేవలు అందించడంతో సివిల్ ఆస్పత్రిలో ప్రసవాల ప్రక్రియ ప్రారంభమైంది. దీంతో మండలంలోని ప్రజలు, ప్రధానంగా గర్భిణీలు వర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ సత్య శారద

నర్సంపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త

ఈ నెల 17న నిర్వహించనున్న మూడవ విడత ఎన్నికల నేపథ్యంలో నర్సంపేట, ఖానాపూర్, చెన్నారావుపేట, నెక్కొండ మండలాల ఎంపిడిఓ కార్యాలయాలను సందర్శించి చేపడుతున్న పోలింగ్ ఏర్పాట్లను వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద సోమవారం పరిశీలించారు. నాలుగు మండలాల్లో జరగనున్న పోలింగ్‌కు సంబంధించి పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు, పోలింగ్ సామగ్రి పంపిణీ, బ్యాలెట్ బ్యాక్స్ లకు సీల్, లాజిస్టిక్స్ నిర్వహణ, ఎన్నికల సిబ్బంది కేటాయింపు, భద్రతా చర్యలు తదితర అంశాలపై కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు. పోలింగ్ రోజున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.



సమర్థవంతమైన, పారదర్శకమైన మరియు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను ప్రతి స్థాయిలో ఖచ్చితంగా అమలు చేయాలని, ఎన్నికల నిర్వహణలో ఏ చిన్న లోపం కూడా చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన బ్యాలెట్ పేపర్లు, ఎన్నికల సామగ్రి, సీలింగ్ మెటీరియల్, రవాణా ఏర్పాట్లు, పోలింగ్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్శనలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈవో రాంరెడ్డి, ఆర్డిఓ ఉమారాణి, సుమా, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, డిబిసిడివో పుష్పలత, డిఎస్‌సిడివో భాగ్యలక్ష్మి, సంబంధిత మండలాల తహసీల్దార్లు ఎంపిడిఓలుఅధికారులు పాల్గొన్నారు.

# ముఖగుర్తింపు హాజరుతో సమయపాలన క్రమశిక్షణ

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 15 ప్రభాతవార్త :

ముఖగుర్తింపు హాజరుతో సమయపాలన, క్రమశిక్షణ, యూనివర్సిటీ ప్రతిష్ట పెంపు" కాకతీయ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ఆచార్య కర్నాటి ప్రతాప్‌రెడ్డి కాకతీయ యూనివర్సిటీలో ముఖ గుర్తింపు ఆధారిత హాజరు విధానం ద్వారా సమయపాలన, క్రమశిక్షణ పెంపుతో పాటు విశ్వవిద్యాలయ ప్రతిష్టను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లవచ్చని యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ఆచార్య కర్నాటి ప్రతాప్‌రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణంలో సోమవారం ముఖ గుర్తింపు హాజరు ప్రక్రియను లాంఛనంగా ప్రారంభించిన సందర్భంగా ఆయన ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతీఉద్యోగి తన కార్యాలయం/విభాగానికి సంబంధించిన రాక-పోకలను విధిగా నమోదు చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ముఖ గుర్తింపు హాజరు వ్యవస్థ సీసీటీవీ పర్యవేక్షణలో ఉంటుందని తెలిపారు. 100 మందికి పైగా ఉద్యోగులు ఉన్న కార్యాలయాలు, విభాగాలలో ముఖ గుర్తింపు హాజరు పరికరాలను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. రెగ్యులర్



అధ్యాపకులు, కాంట్రాక్టు అధ్యాపకుల కోసం మొబైల్ హాజరు విధానాన్ని అమలు చేస్తున్నామని, వీటన్నింటినీ యూనివర్సిటీ నెట్‌వర్క్ ఇన్‌చార్జ్ ద్వారా అనుసంధానం చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోనే తొలిసారిగా కాకతీయ యూనివర్సిటీ ఈ ముఖ గుర్తింపు హాజరు విధానాన్ని అమలులోకి తీసుకువస్తోందని తెలిపారు. ప్రారంభ దశలో సంప్రదాయ హాజరు రిజిస్టర్‌ను కొనసాగించి, తదుపరి దశలో వాటిని పూర్తిగా తొలగించనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం మొత్తం ఏడు ప్రదేశాల్లో ముఖ గుర్తింపు హాజరు పరికరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీటిలో హాస్టల్ ఆఫీస్, ఇంజనీరింగ్ కాలేజ్ (కో ఎడ్యుకేషన్), ప్రిన్సిపాల్ కార్యాలయం, పరిపాలన భవనం, పరీక్షల విభాగం, ఫార్మసీ కాలేజ్, దూరవిద్య కేంద్రం ఉన్నాయి. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం పాల్గొన్నారు. ముఖ గుర్తింపు హాజరు విధానం అమలుకు సమన్వయం చేస్తున్న యూనివర్సిటీ నెట్‌వర్కింగ్ సెల్ సంచాలకులు డాక్టర్ డి. రమేష్, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ బి. రమలను వైస్ చాన్స్‌లర్ అభినందించారు.